
IRS PUBLICATIONS
e-mail: irspublications123@gmail.com

Truth of News
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in




http://www.suryavastavam.in
శనివారం | 29 జూన్ 2024 | తిరుపతి
సంపుటి 1 | సంచిక 25
పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Tirupati, Guntur, Nellore, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

## పోలవరాన్ని చూస్తే నా కళ్ల వెంట నీళ్లొచ్చాయి: సీఎం చంద్రబాబు



అమరావతి జూన్ 28 (సూర్య వాస్తవం) : పోలవరాన్ని జగన్ గోదావరిలో ముంచారని సీఎం చంద్రబాబు మండిపడ్డారు. విభజన వల్ల రాష్ట్రానికి జరిగిన నష్టం కంటే జగన్ చేసిన నష్టమే ఎక్కువన్నారు. పోలవరం ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబు శుక్రవారం శ్వేతపత్రం విడుదల చేశారు. గత ఐదేళ్లలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులకు సంబంధించిన పురోగతిని రాష్ట్ర ప్రజల ముందుంచిన ఆయన.. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు పరిస్థితి చూసి తన కళ్ల వెంట నీళ్లొచ్చాయన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ..“ పోలవరం గురించి వాస్తవ పరిస్థితులను ప్రజలకు తెలిపేందుకే శ్వేతపత్రం విడుదల చేస్తున్నాం. ఏడు శ్వేతపత్రాలు విడుదల చేస్తున్నాం. మేధావులు, నిపుణులు సహా అందరి సలహాలూ తీసుకుంటాం. ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలబడాలి. కేంద్రం నుంచి వీలైనంత ఎక్కువగా నిధులు తెచ్చుకోవాలి. 25 రోజుల్లో బడ్జెట్ ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉంది. వెబ్‌సైట్ల ద్వారా పత్రాలన్నీ అందుబాటులో ఉంచుతాం” అన్నారు. పోలవరం ప్రాజెక్టుపై గత సీఎం జగన్ అసెంబ్లీ వేదికగా ఏటా చేసిన 2లో

# వాయిదాలతో మొదలైన పార్లమెంట్

## నీట్ పేపర్ లీకేజీపై చర్చకు విపక్షం పట్టు




- రాహుల్ గాంధీ మాట్లాడుతుండగా మైక్ కట్.....
- చర్చ కోరుతూ వాయిదా తీర్మానం ఇచ్చిన కాంగ్రెస్
- తిరస్కరించిన స్పీకర్ ఓంబిర్లా..
- గందరగోళం మధ్య జూలై 1కి వాయిదా



అమరావతి ప్రత్యేక ప్రతినిధి (సూర్య వాస్తవం ): పార్లమెంట్ సమావేశాల్లో శుక్రవారం గందరగోళం నెలకొంది. నీట్‌లో అవకతవకలపై కేంద్ర ప్రభుత్వాన్ని విపక్ష పార్టీలు నిలదీశాయి. ఇండియా కూటమి, ఎన్డీఏ వాగ్వాదానికి దిగాయి.నీట్ పేపర్ లీక్ అంశాన్ని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లేవనెత్తడంతో మైక్‌ను ఆఫ్ చేశారని కాంగ్రెస్ శుక్రవారం పేర్కొంది.ఆ తర్వాత మైక్రోఫోన్ యాక్సెస్ కోసం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను రాహుల్ గాంధీ అభ్యర్థిస్తున్నట్లు ఉన్న వీడియోను కాంగ్రెస్ తమ అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. నీట్ వివాదంపై చర్చ జరగాలని రాహుల్ గాంధీ కోరారు. నీట్ పై ప్రభుత్వం నుంచి ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. నీట్ డిమాండ్‌పై విపక్షాలు గందరగోళం సృష్టించడంతో స్పీకర్ ఓం బిర్లా లోక్‌సభను సోమవారానికి వాయిదా వేశారు. దేశంలో జరుగుతున్న పేపర్ లీకేజీల వల్ల యువత 2లో

## చంద్రబాబును కలిసిన తెలంగాణ గవర్నర్ రాధాకృష్ణన్



అమరావతి ప్రత్యేక ప్రతినిధి (సూర్య వాస్తవం ): సీఎం చంద్రబాబును తెలంగాణ గవర్నర్ రాధాకృష్ణన్ కలిశారు. విజయవాడ పర్యటనలో భాగంగా ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో ఆయనతో సమావేశమయ్యారు. హైదరాబాద్ నుంచి గన్నవరం విమానాశ్రయానికి వచ్చిన ఆయన రోడ్డు మార్గంలో ఉండవల్లిలోని చంద్రబాబు నివాసానికి వెళ్లిన ఆయనను లోకేశ్ సాదరంగా ఆహ్వానించారు.ఈ భేటీ మర్యాదపూర్వకమే అని అధికారిక వర్గాలు తెలిపాయి. అయితే రాధాకృష్ణన్, చంద్రబాబు సమావేశంలో ఇప్పటికీ పరిష్కారం కాని రాష్ట్ర విభజన సమస్యలు ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## అప్రమత్తంగా ఉండండి, భారీ వర్షాలపై హోంమంత్రి అనిత సమీక్ష..

### ఏపీ ఎమర్జెన్సీ అలర్ట్ సెంటర్ విధులను మంత్రి అనితకు వివరించిన అధికారులు

3లో



## బిజీబిజీగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

### ఇటు శాఖల సమీక్షలు చేస్తూ.... అటు ప్రజల సమస్యలు తెలుసుకుంటూ...

3లో



## రుణమాఫీకి నాలుగు రోజుల్లో మార్గదర్శకాలు: సీఎం రేవంత్



న్యూఢిల్లీ జూన్ 28 (సూర్య వాస్తవం) :రుణమాఫీకి నాలుగు రోజుల్లో మార్గదర్శకాలు విడుదల చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇందుకు రేషన్ కార్డు ప్రామాణికం కాదని స్పష్టం చేశారు. రూ.2లక్షల వరకు మాత్రమే రుణమాఫీ చేస్తామన్నారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. “రైతు రుణమాఫీ తర్వాత రైతుబంధు ఇతర పథకాలపై దృష్టి పెడతాం. కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టిన రెండు రోజుల తర్వాత తెలంగాణ బడ్జెట్ సమావేశాలుంటాయి. తెలంగాణ బడ్జెట్ వాస్తవ అంచనాలకు అనుగుణంగా ఉండాలని అధికారులకు చెప్పాం. అంచనాలకు మించి ఊహాజనిత లెక్కలతో బడ్జెట్ ఉండకూడని అధికారులను ఆదేశాలు ఇచ్చాం. మండలాలు రెవెన్యూ డివిజన్ విషయంపై అసెంబ్లీలో చర్చించి కమిషన్ ఏర్పాటు చేస్తాం. కాళేశ్వరం సంబంధించిన వాస్తవాలను కూడా అసెంబ్లీ ముందుకు తెస్తాం. చర్చల తర్వాత డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదిక, నిపుణుల సూచన మేరకు ముందుకు వెళ్తాం” అన్నారు. రాష్ట్రం రూ.7లక్షల కోట్ల అప్పుల్లో ఉంది. ప్రతి నెల రూ. 7వేల కోట్ల అప్పులు కడుతున్నాం. రాష్ట్రం విడిపోయినప్పుడు నెలకు రూ. 6,500 కోట్లు కట్టేవారు. గత ప్రభుత్వం 7 నుంచి 11 శాతం వడ్డీతో రుణాలు తెచ్చారు. రుణభారం తగ్గేలా రుణాల వడ్డీని తగ్గించుకునే పనిలో ఉన్నాం. ఒక్కశాతం తగ్గినా రూ. 700 కోట్లు ఆదా అవుతాయి. ఈ మేరకు కేంద్రంతో సంప్రదింపులు చేస్తున్నాం. బడ్జెట్‌కు ముందే రాష్ట్రానికి కావాల్సిన అంశాలను కేంద్రం దృష్టిలో ఉంచి ఎక్కువ నిధులు పొందే ప్రయత్నం చేస్తున్నాం. అన్ని శాఖలకు సంబంధించిన రాష్ట్ర మంత్రులు.. కేంద్రమంత్రులను ఇప్పటికే ఒకసారి కలిశారు” అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

## నేడు కొండగట్టుకు డిప్యూటి సిఎం పవన్

**హైదరాబాద్** జూన్ 28 (సూర్య వాస్తవం) : జనసేన చీఫ్, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ శనివారం జగిత్యాల జిల్లాలోని కొండగట్టు పుణ్యక్షేత్రాన్ని దర్శించుకోనున్నారు. దీంతో పవన్ కల్యాణ్ పర్యటన నేపథ్యంలో పోలీసులు తగు జాగ్రత్తలు తీసుకుం టున్నారు. ఈ మేరకు ఏపీ పోలీసులు పవన్ పర్యటన షెడ్యూల్‌ను విడుదల చేశారు. వారాహి అమ్మవారి దీక్షలో పవన్ కల్యాణ్.. శనివారం ఉదయం 7 గంటలకు మాదాపూర్‌లోని తన నివాసం నుంచి రోడ్డు మార్గంలో కొండ గట్టుకు బయల్దేరనున్నారు. ఉదయం 11 గంటలకు కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయానికి ఆయన చేరుకోను న్నారు. గంటన్నర పాటు కొండగట్టు పుణ్యక్షేత్రంలో పవన్ గడపనున్నారు. ఆంజనేయస్వామికి పవన్ ప్రత్యేక పూజలు చేయనున్నారు. అనంతరం మధ్యాహ్నం 12.30 గంటలకు కొండగట్టు నుంచి మాదాపూర్‌కు రోడ్డు మార్గంలో తిరిగి రానున్నారు. శనివారం రాత్రికి హైదరాబాద్‌లోనే డిప్యూటీ సీఎం పవన్ బస చేయనున్నారు.

## డయేరియా నివారణకు తక్షణమే స్పెషల్ డ్రైవ్

- మంచి నీటి పైప్ లైన్‌ల లీకేజిలను 24 గంటల్లో అరికట్టాలి
- రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ



అమరావతి జూన్ 28 (సూర్య వాస్తవం) : వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధులను అరికట్టేందుకై అవసరమైన అన్ని చర్యలను చేపట్టేందుకు తక్షణమే స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అధికారులను ఆదేశించారు. మంచినీటి పైపుల్లో లీకేజి లు ఉంటే 24 గంటల్లో అరికట్టాలని, కాలువల్లో చెత్తాచెదారాన్ని జూలై మాసాంతాని కల్లా తొలగించాలని ఆదేశించారు. అమరావతి సచివాలయంలోని ఐదో బ్లాక్ కాన్ఫరెన్స్ హాల్ లో రాష్ట్రంలోని మొత్తం 17 మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు, ఇంజినీరింగ్ అధికారులతో 2లో

సూర్య వాస్తవం

శనివారం 29-06-2024

## పోలవరాన్ని చూస్తే నా కళ్ల వెంట నీళ్లొచ్చాయి: సీఎం

మొదటి పేజీ తరువాయి

ప్రసంగాలతో పాటు మంత్రిగా అంబటి రాంబాబు చేసిన ప్రకటన వీడియోలను మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు ప్రదర్శించారు. "పోలవరంపై మొదటి శ్వేతపత్రం విడుదల చేస్తున్నాం. సాగునీటి ప్రాజెక్టులపై రెండో శ్వేతపత్రం ఇస్తాం. రాష్ట్ర అభివృద్ధికి జీవనాడి పోలవరం. నదుల అనుసంధానానికి గుండెలాంటిది. ఇలాంటి పోలవరానికి జగన్ ఒక శాపంలా మారారు. ఈ ప్రాజెక్టు విషయంలో క్షమించరాని నేరం చేశారు. రాష్ట్రానికి అమరావతి, పోలవరం రెండూ ప్రధాన ప్రాజెక్టులు. ఈ రెండూ రాష్ట్రానికి రెండు కళ్లులాంటివి. ఈ రెండూ పూర్తి చేసుకుంటే విభజనలో జరిగిన అన్యాయాన్ని, నష్టాన్ని పూడ్చుకొనే అవకాశం ఉంటుంది. రాష్ట్రాన్ని నాశనం చేసే హక్కు ఎవరికీ లేదు. పోలవరం ధ్వంసం జాతికి జరిగిన విద్రోహం. రాష్ట్ర అభివృద్ధికి జలవిద్యుత్ కీలకం. ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తే వ్యవసాయ రంగానికి ఊతం వస్తుంది. విభజన వల్ల జరిగిన నష్టం కంటే జగన్ చేసిన నష్టమే అధికం. 2014-19 మధ్య పోలవరానికి రూ.11,762 కోట్లు ఖర్చు చేశాం. వైకాపా ప్రభుత్వం కేవలం రూ.4,167 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. జగన్ మూర?త్వం వల్లే దయాఫ్రమ్ వాల్ దెబ్బతింది. జగన్ ప్రమాణం చేస్తూనే పోలవరం పనులు ఆపేశారు" అన్నారు. ప్రత్యామ్నాయం లేకుండా కాంట్రాక్టర్లను తొలగించారు. సమర్థులైన అధికారులను బదిలీ చేశారు. దయాఫ్రమ్‌వాల్ దెబ్బతిందని హైదరాబాద్ ఐఐటీ బృందం చెప్పింది. ఆ విషయం జగన్‌కు రెండేళ్ల తర్వాత తెలిసింది. కాంట్రాక్టర్లను మార్చొద్దని పీపీఏ హెచ్చరించింది. 2009లోనూ వైఎస్ కాంట్రాక్టర్‌ను మార్చారు. వైఎస్ కాంట్రాక్టర్‌ను మార్చడం వల్ల హెడ్ వర్క్స్ నిలిచిపోయాయి. ఆయన చేసిన తప్పే జగన్ కూడా చేశారు. పీపీఏ హెచ్చరికలను జగన్ పెడచెవిన పెట్టారు. 2019 ఆగస్టు 16న సీఎస్‌కు పీపీఏ లేఖ రాసింది. ఏజెన్సీలను మార్చొద్దని స్పష్టంగా చెప్పింది. నీతిఆయోగ్ బృందం నాటి సర్కారు తప్పిదాలను ఎత్తి చూపింది. కాఫర్ డ్యామ్ గ్యాపులు పూర్తి చేసేటప్పుడు ఏజెన్సీని మార్చారు. 2018లో దయాఫ్రమ్‌వాల్‌ను రూ.436 కోట్లతో మేం పూర్తి చేస్తే.. దాని మరమ్మతులకే రూ.447 కోట్లు ఖర్చయింది. కొత్త దయాఫ్రమ్ వాల్ నిర్మాణానికి రూ.990 కోట్లు ఖర్చవుతుంది. దీని నిర్మాణానికి కనీసం రెండు సీజన్లు అవసరం. కాఫర్ డ్యామ్ సీపేజ్ వల్ల ఏ పనులూ చేసే పరిస్థితి లేదు. జగన్ చేసిన విధ్వంసంతో పోలవరం ప్రాజెక్టు భౌగోళిక పరిస్థితులు మారాయి. జగన్ సర్కార్ అసమర్థతతో గైడ్‌బండ్ కుంగిపోయింది. రూ.80 కోట్లతో నిర్మించిన ఈ గైడ్‌బండ్ నిరుపయోగంగా మారింది. తెదేపా హయాంలో పోలవరం 72 శాతం పూర్తయితే.. వైకాపా హయాంలో కేవలం 3.84 శాతం పనులే జరిగాయి. పోలవరానికి కేంద్రం ఇచ్చిన నిధుల్లో రూ.3,385 కోట్లు మళ్లించారు. తెదేపా హయాంలో పోలవరం పనులకు ప్రశంసలు దక్కితే.. వైకాపా హయాంలో పీపీఏ, ఐఐటీ నిపుణుల చీవాట్లు దక్కాయి. పోలవరం మరమ్మతుల కోసం అమెరికా, కెనడా నుంచి నిపుణుల్ని రప్పిస్తున్నాం. జగన్ అరాచకంతో నిపుణులు కూడా భయపడే పరిస్థితి వచ్చింది. పోలవరంలో తప్పులు చేసిన అధికారుల్ని మారుస్తున్నాం. పోలవరంలో ప్రధాన దోషిని జనం ఇంటికి పంపారు. పోలవరం ఎత్తు విషయంలో రాజీ లేదు. అందరం సమష్టిగా పనిచేసి ప్రజలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నా" అని చంద్రబాబు అన్నారు.

## వాయిదాలతో మొదలైన పార్లమెంట్

భవిష్యత్తు పాడైపోతుందని కాంగ్రెస్ ఎంపీ దీపేందర్ హూడా అన్నారు. హరియాణాలో పేపర్ లీక్ కేసులు అధికంగా నమోదయ్యాయని చెప్పారు. నీట్‌పై చర్చ చేయాల్సిందే నని పట్టుబట్టారు. నినాదలతో గందరగోళ పరిచే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో స్పీకర్ ఓంబిర్లా సభను మధ్యాహ్నం 12గంటలకు వాయిదా వేశారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో 'నీట్ పేపర్ లీక్ వ్యవహారం దుమారం రేపుతోంది. దీనిపై చర్చ జరపాలని విపక్షాలు డిమాండ్ చేయడంతో లోక్‌సభ, రాజ్యసభల్లో శుక్రవారం గందరగోళ వాతావరణం నెలకొంది. ప్రతిపక్షాల ఆందోళనలతో లోక్‌సభ సోమవారానికి వాయిదా పడింది. ఉదయం 11 గంటలకు లోక్‌సభ ప్రారంభం కాగానే ఇటీవల మృతిచెందిన పలువురు రాజకీయ ప్రముఖులకు సభ సంతాపం ప్రకటించింది. అనంతరం రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని కేంద్రం ప్రవేశపెట్టింది. దీనిపై స్పీకర్ చర్చను ప్రారంభించగా.. ప్రతిపక్షాలు నీట్ అంశాన్ని లేవనెత్తాయి. నీట్ పేపర్ లీక్ అంశంపై విద్యార్థుల కోసం సభలో చర్చించాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కోరారు. ఇందుకు సభాపతి ఓం బిర్లా అంగీకరించకపోవడంతో విపక్షాలు ఆందోళనకు దిగాయి. దీంతో స్పీకర్ సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. ఆ తర్వాత సభ తిరిగి ప్రారంభమైనప్పటికీ పరిస్థితిలో ఎలాంటి మార్పు రాలేదు. అయితే విపక్షాలు నిబంధనలు కాదని డిమాండ్ చేయడం సరికాదని పార్లమెంటరీ వ్యవహారా మంత్రి కిరణ్ రిజు అన్నారు. రాష్ట్రపతి ప్రసంగాన్ని ధన్యావా తీర్మానం అయిపోయాక చర్చకు అవకాశం ఉంటుందని చెప్పారు. అయితే దీనిని విపక్షాలు అంగీకరించలేదు. ప్రతిపక్షాల నిరసన నేపథ్యంలో సభను సోమవారానికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. అటు రాజ్యసభలోనూ ఇదే గందరగోళం కన్పించింది. నీట్ అంశంపై చర్చకు పట్టుబడుతూ విపక్ష సభ్యులు నినాదాలు చేశారు. వారి ఆందోళనల నడుమ కొంతసేపు ఛైర్మన్ సభను నడిపించారు. అయినప్పటికీ వారు తగ్గకపోవడంతో ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. సభ తిరిగి ప్రారంభమైన తర్వాత కూడా ప్రతిపక్షాల ఆందోళన కొనసాగింది. వారి నిరసనల నడుమే రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై రాజ్యసభలో చర్చను చేపట్టారు. అంతకుముందు కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడుతూ.. నీట్ పేపర్ లీక్ సమస్య.. దేశ యువతకు సంబంధించిన కీలకమైన అంశం. దానిపై సభలో అర్థవంతమైన, గౌరవప్రదమైన చర్చను ప్రధాని మోదీ చేపట్టాలి. విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం, ప్రతిపక్షం కలిసి పనిచేస్తోందనే సందేశాన్ని పార్లమెంట్ ఇవ్వాలని అన్నారు. 18వ లోక్‌సభ సమావేశాలు సోమవారం మొదలయ్యాయి. సోమ,మంగళ వారాలు సభలో కొత్త సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమాలతో ముగిసాయి. బుధవారం స్పీకర్ ఎన్నిక జరిగింది. గురువారం ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు.శుక్రవారం నుంచి సాధారణ సమావేశాలు మొదలయ్యాయి.

## తీహార్ జైల్లో హరీష్ రావు...

### -కల్వకుంట్ల కవితతో ములాఖత్..



న్యూఢిల్లీ జూన్ 28 (సూర్య వాస్తవం) : డిల్లీ మద్యం కేసులో తిహార్ జైలులో జ్యుడిషియల్ కస్టడీలో ఉన్న ఎమ్మెల్సీ కవితను మాజీ మంత్రి హరీశ్‌రావు కలవడం జరిగింది.ఉదయం ములాఖాత్ సమయంలో ఆమెను కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మానసికంగా ధైర్యంగా ఉండాలని హరీష్ రావు కవితకు సూచించారు. గతంలోనూ కవితను మాజీ మంత్రి కేటీఆర్ సహా పలువురు కలిసి ఆమె యోగక్షేమాలు తెలుసుకున్నారు. కొద్ది రోజుల క్రితం మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్లు కవితతో ములాఖత్ అయ్యారు.

## డయేరియా నివారణకు తక్షణమే స్పెషల్ డ్రైవ్

మొదటి పేజీ తరువాయి

మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం లో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, దానికి తగ్గట్లుగా ముందస్తు నివారణ చర్యల కోసం ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కమిషనర్లకు సూచించారు. ఇప్పటి వరకూ మున్సిపాల్టీల్లో ఎక్కడా డెంగ్యూ కేసులు రాలేదని, అక్కడక్కడా డయేరియా కేసులు మాత్రమే నమోదు అయ్యాయన్నారు. దీనిపై వైద్యారోగ్యశాఖ అధికారులతో కూడా చర్చించినట్లు మంత్రి తెలిపారు. డయేరియా నివారణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని, డ్రెయిన్ లలో సిల్ట్ తొలగించి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడాలన్నారు. త్రాగునీటి సరఫరా పైపుల లీకేజీల నియంత్రణకు, కాలువల్లో చెత్తాచెదరాన్ని తొలగించి పారిశుద్య పరిస్థితులను మెరుగు పర్చేందుకు దాదాపు రూ.50 కోట్లను త్వరలో విడుదల చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న కమిషనర్లు వారి కార్పొరేషన్లలో అమలు చేయబడుచున్న పలు కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రికి వివరించారు. మున్సిపల్ కార్పొరేషన్ల ఆర్ధిక పరిస్థితిని వివరించడంతో పాటు తాగు నీరు సరఫరా మెరుగుకు, మురుగునీటి పారుదల వ్యవస్థ అభివృద్ధికి, డ్రెయిన్ లలో మురుగు తొలగింపుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, ఏపీ అర్బన్ ఫైనాన్సు, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలెప్మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డి.హరిత, సిడిఎంఎ శ్రీధర్, టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ విద్యుల్లత, పబ్లిక్ హెల్త్ ఇంజనీరిం గ్ ఇన్ చీఫ్ ఆనందరావు మరియు 17 మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు ఈ సమీక్ష సమావేశం లో పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తో ఎంపి ఈటల భేటీ

న్యూఢిల్లీ జూన్ 28 (సూర్య వాస్తవం) : నితిన్ గడ్కారీ కలిసి మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం, తెలంగాణలో ఉన్న సమస్యలను ఎంపీ ఈటల రాజేందర్ వివరించారు. తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడుతూ కొంపల్లి ఫ్లై ఓవర్లు అండర్ పాస్, నత్తనడక నడుస్తున్న ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్, శామీర్ పేట రోడ్డు, ఎల్బీ నగర్ అండర్ పాస్, హుజూరాబాద్ రోడ్డు సమస్యలపై చర్చించాము. హైదరాబాద్ లో నిర్మించేవి అన్నీ అండర్ పాస్ లు కాకుండా ఫ్లై ఓవర్ లు నిర్మించాలని కోరాము. హుజూరాబాద్ లో సింగాపూర్, రాంపూర్, రంగాపూర్, పెద్దపాపాయపల్లిలో రైతులకు ఇబ్బంది లేకుండా సర్వీస్ రోడ్డు నిర్మాణం చేయాలని కోరాం. సమగ్రంగా మరో సమావేశం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు.

## జగన్ కాపాడకుంటే పిన్నెల్లి పాపాల పుట్ట ఎప్పుడో పగిలేది

### - ప్రత్తిపాటి పుల్లారావు

అమరావతి జూన్ 28 (సూర్య వాస్తవం) : పల్నాడులో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పెంచి పోషించింది, ఇంతకాలం కాపాడింది మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డే అన్నారు మాజీమంత్రి, చిలకలూరిపేట తెలుగుదేశం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. ఈ నేపథ్యంలోనే ప్రభుత్వం మారడంతోనే రాష్ట్రంలో రౌడీమూకలకు కాలం చెల్లిందనడానికి పిన్నెల్లి అరెస్టుతో సరైన సంకేతం పంపినట్లైందన్నారాయన. ప్రజలందర్నీ భయం గుప్పిట్లోకి నెట్టి, ఆ భయమే పెట్టుబడిగా వేలకోట్లు సంపాదించుకుని, ఎంతోమంది తెలుగుదేశం పార్టీ వారి రక్తం కళ్లచూసినా రాక్షసుడు మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి అని ధ్వజమెత్తారు ప్రత్తిపాటి. మూడున్నర దశాబ్దాలుగా ఉమ్మడి గుంటూరు జిల్లా రాజకీయాలను చూస్తున్న తనకే గత అయిదేళ్లుగా మాచర్ల నియోజకవర్గంలో నెలకొన్న దారుణ పరిస్థితులు భీతి కలిగించాయన్నారు. అంతగా నియోజకవర్గాన్ని భ్రష్టుపట్టించిన ప్రజాప్రతినిధిని చరిత్రలో చూడలేదన్నారు ప్రత్తిపాటి. శుక్రవారం చిలకలూరిపేటలోని క్యాంపు కార్యాలయంలో ప్రత్తిపాటి పుల్లారావు మీడియాతో మాట్లాడారు. మాచర్ల కేంద్రంగా పిన్నెల్లి నిర్మించిన నేరసామ్రాజ్యాన్ని కూకటివేళ్లతో పెకలించడానికి ఇక సమయం ఆసన్నమైందన్నారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్టు దెబ్బతో పల్నాడు ప్రాంత వైకాపా నేతలతో పాటు ఇంతకాలం జగన్ అండ తో చెలరేగిపోయిన రౌడీలందర్నీ వణుకు మొదలైందన్నారు ప్రత్తిపాటి. వెయ్యి గొడ్లను తిన్న రాబందు కూడా ఒక్క గాలివానతో కొట్టుకుని పోక తప్పదని, అలానే ప్రభంజనం లాంటి విజయంతో రాష్ట్రంలో కొలువుదీరిన ప్రజాప్రభుత్వంతో పిన్నెల్లి మాఫియా ఆటకట్టిందని ఆయన చుర కలు వేశారు. పరారీలో ఉన్న పిన్నెల్లి సోదరు వెంకటరామిరెడ్డి, వాళ్ల చేతుల్లో ఆయుధాల్లా పని చేసిన చేసిన తురకా కిషోర్ ముఠానూ సాధ్యమైనంత త్వరగా పట్టుకోవాలని, పల్నాడులో పూర్తి స్థాయి ప్రశాంత పరిస్థితులు నెలకొల్పడంతో అదే కీలకమని ప్రత్తిపాటి సూచించారు. నిజానికి పిన్నెల్లి అయిదేళ్లుగా ఎన్నో నేరాలు, ఘోరాలు చేసినా బీసీ నాయకుడు తోట చంద్రయ్య హత్య రోజు నుంచే పిన్నెల్లి రాజకీయ పతనం ప్రారంభమైందన్నారు ప్రత్తిపాటి. అసలు ఇలాంటివ్యక్తికి ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉండడానికే ఏమాత్రం అర్హతలేదన్నారు. బాధితులపైనే ఎదురుకేసులు పెట్టించి దోచుకున్న పిన్నెల్లి ముఠా వేళ్లు కత్తిరింపుతోనే ప్రశాంత పల్నాడు సాధ్యమని, ఇంతకా లం అతడి దురాగతాలకు అండగా నిలిచిన పోలీసు సిబ్బందిపైనా చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసు ఉన్నతాధికారులను ప్రత్తిపాటి పుల్లారావు కోరారు.

## ఫస్ట్ వార్డ్ సెంటర్లు డమోరియా వ్యాధిపై అవగాహన



గుంతకల్లు, సూర్య వాస్తవం: గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో ఉన్నటువంటి. కాలువ గడ్డ దగ్గర ఉన్నటువంటి ఫస్ట్ సెంటర్ నందు శుక్రవారం సంబంధిత అధికారులు డెమోరియా. మలేరియా అవగాహన కార్యక్రమం చేపట్టి, వారు మాట్లాడుతూ వ్యక్తిగత పరిసర ప్రాంతాలలో శుభ్రంగా ఉంచాలి ప్రతి ఒక్కరూ కాంచిన నీటిని వాడాలి. పిల్లల నుంచి పెద్దవారి దాకా ప్రతి ఒక్కరూ శుభ్రంగా ఉండాలి. ఏవైనా తలనొప్పి. ఆరోగ్యం బాగాలేదని తెలిస్తే వెంటనే డాక్టర్లుని సంప్రదించాలి ఈ వ్యాధి వలన మండలంలో జిల్లాలో చాలామంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. జబ్బు వచ్చిన తర్వాత ఏమీ చేయలేము. ముందుగానే మనం శుభ్రంగా ఉంటే మనతో పాటు మన కుటుంబ సభ్యులు మన చుట్టుప్రక్కల వారు కూడా గంగా ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. ఐసిడిఎస్. సిడిపిఓ ఢిల్లీశ్వరి సూపర్వైజర్ రామలక్ష్మి. ఏఎన్ఎం మహేశ్వరి. అంగన్వాడి కార్యకర్తలు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## పదవీవిరమణ సమయంలో ఊరట

### జవహర్ రెడ్డి, పూనం మాలకొండయ్యలకు పోస్టింగ్



అమరావతి జూన్ 28 (సూర్య వాస్తవం) : వైకాపా ప్రభుత్వంలో కీలక హోదాల్లో వివాదాస్పదంగా పనిచేసి, ఈ నెలాఖరులో పదవీవిరమణ చేయనున్న ఇద్దరు సీనియర్ ఐఏఎస్ అధికారులకు రిటైర్మెంట్ ముంగిట పోస్టింగులు ఇచ్చి కూటమి ప్రభుత్వం హుందాగా వ్యవహరించింది. వారిలో ఒకరు మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డి కాగా, మరొకరు పూనం మాలకొండయ్య. గత ప్రభుత్వంలో సీఎస్‌గా పనిచేసిన జవహర్‌రెడ్డి.. నాటి అధికార పార్టీ పెద్దలతో అంటకాగడంతో పాటు ఎన్నికల్లో వైకాపాకు అనుకూలంగా వ్యవహరించినట్లు ఆరోపణలు మూటగట్టుకున్నారు. నాటి ప్రభుత్వ పెద్దలకు ప్రయోజనం చేకూర్చడం కోసం తీవ్రంగా శ్రమించారు. పింఛన్ల కోసం వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు కూడా మండుటెండలో బ్యాంకుల చుట్టూ తిరిగి ఇబ్బంది పడేలా చేశారు. సీనియర్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు పోస్టింగ్ విషయంలో కూడా రిటైర్మెంట్ ముందు అమానవీయంగా, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించగా ఆయన కోర్టుకు వెళ్లి పోస్టింగ్‌కు అనుమతి పొందాల్సి వచ్చింది. ఇలాంటి వివాదాస్పద చర్యల కారణంగా ఎన్నికల ఫలితాల అనంతరం జవహర్‌రెడ్డిని కూటమి ప్రభుత్వం పక్కన పెట్టినా.. ఈ నెలాఖరుకు పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో పోస్టింగ్ ఇచ్చి హుందాగా వ్యవహరించింది. పోస్టింగ్ లేకపోతే అవమానకరంగా పదవీవిరమణ చేయాల్సి వచ్చేది. దీంతో ఆయనను ఈడబ్ల్యూఎస్ (ఆర్థికంగా వెనకబడిన వర్గాలు) సంక్షేమశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించింది. ప్రస్తుతం ఈ పోస్టులో ఉన్న అనంతరామును అదనపు బాధ్యతల నుంచి రిలీవ్ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ గురువారం ఇచ్చిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నిరీక్షణలో ఉన్న పూనం మాలకొండయ్యను సాధారణ పరిపాలన శాఖలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న పోలా భాస్కర్‌ను అదనపు బాధ్యతల నుంచి రిలీవ్ కావాలని ఆదేశించారు. పూనం మాలకొండయ్య వైకాపా హయాంలో నాటి సీఎం జగన్‌కు ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. ఆమె కూడా ఈ నెలాఖరులో రిటైర్ కానున్నారు. ఇటీవల కేంద్ర సర్వీసునుంచి ఏపీ కేడర్‌కు వచ్చిన పీయూష్ కుమార్‌ను సీఎంకు ముఖ్య కార్యదర్శిగా నియమించారు. ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శిగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. అక్కడ పనిచేస్తున్న ఎస్ఎస్ రావత్ సెలవులో ఉన్నారు. ఆయన్ను రిలీవ్ చేయాలని ఆదేశించారు.

## జులై 1 నుంచే కొత్త నేర న్యాయ చట్టాలు

న్యూఢిల్లీ జూన్ 28 (సూర్య వాస్తవం) : సీఆర్పీసీ, ఐఈఏ చట్టాల స్థానంలో ఇటీవల కొత్తగా తీసుకొచ్చిన భారతీయ న్యాయ సంహిత 2023, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత 2023, భారతీయ సాక్ష అధినియమ్ 2023 పేరుతో మూడు చట్టాలు జులై1 నుంచి దేశ వ్యాప్తంగా అమలులోకి రానున్నాయి. భారతీయ న్యాయ సంహిత-2023, భారతీయ సాక్ష్య బిల్లు-2023, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత- 2023లు 1860 నాటి భారతీయ శిక్షాస్మృతి, క్రిమినల్ ప్రొసీజర్ (అతీఖఅ) కోడ్ -1973, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్- 1872 స్థానాలను భర్తీ చేయనున్నాయి.వీటికి 2023లో పార్లమెంట్ ఆమోదం తెలిపింది. డిసెంబర్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తర్వాత చట్టాలుగా మారాయి. జాతీయ భద్రతకు ప్రమాదకరమైన టెర్రరిజం, కొట్టిచంపడం వంటి నేరాలకు కఠిన శిక్షలను ఈ చట్టాలు నిర్దేశిస్తున్నాయి. ఏడేళ్లు, అంతకు పైబడి శిక్ష పడిన నేరాల్లో ఫోరెన్సిక్ తప్పనిసరని ఈ చట్టాలు చెబుతున్నారు.భారతీయ న్యాయ సంహితలో 20 కొత్త నేరాలు చేర్చగా, ఎఖఅలో ఉన్న 19 నిబంధనలను తొలగించారు. 33 నేరాల్లో జైలు శిక్షను పెంచారు. 83 నిబంధనలలో జరిమానాపెంచగా.. 23 నేరాలలో తప్పనిసరి కనీస శిక్షను ప్రవేశపెట్టారు. ఆరు నేరాల్లో సమాజసేవను శిక్షగా మార్చారు. కొత్త చట్టాలు భారతీయత, భారత రాజ్యాంగం, ప్రజల శ్రేయస్సుకు ప్రాధాన్యతనిస్తాయని కేంద్ర హోం మంత్రి అమిత్ షా గతంలో చెప్పారు. మూడు చట్టాల పరిధిలోని అన్ని వ్యవస్థలు అమల్లోకి వస్తే ఐదేళ్లలో భారత నేర న్యాయ వ్యవస్థ ప్రపంచంలోనే అత్యంత అధునాతనంగా మారుతుందని ఆయన పేర్కొన్నారు.జీరో ఎఫ్ఆర్,ఆన్లైన్లో పోలీస్ ఫిర్యాదు, ఎలక్ట్రానిక్ రూపం లోనే సమన్లు, దారుణమైన నేరాలకు సంబంధించి నేరం జరిగిన ప్రదేశాన్ని తప్పనిసరిగా వీడియో చిత్రీకరించడం వంటివి కీలక అంశాలుగా ఇందులో ఉండనున్నాయి. ఈ కొత్త చట్టాల ప్రకారం పోలీస్ స్టేషన్కు వెళ్లనవసరం లేకుండానే ఆన్లైన్లో ఫిర్యాదు చేసే వీలు కలుగనుంది. తద్వారా తేలికగా,వేగంగా సమస్యను తెలియజేయడంతోపాటు। పోలీస్ స్పందనను సులభతరం చేస్తుంది.ఏదైనా సంఘటన సమాచారాన్ని ఏ పోలీస్ స్టేషన్ కైనా ఆన్లైన్ తెలియజేయవచ్చు. జీరో ఎఫ్ఎఆర్ ప్రకారం? ఏ వ్యక్తి అయినా పోలీస్ స్టేషన్ పరిధితో సంబంధం లేకుండా ఏ పోలీస్ స్టేషన్లోనైనా ఫిర్యాదు చేయవచ్చు. బాధితులతోపాటు నిందితులు కూడా ఎన్ఐఆర్ కాపీలను ఉచితంగా పొందే వీలుంది. వీటితోపాటు పోలీస్ రిపోర్టు,సాక్షాలు తారుమారు కాకుండా ఉండేందుకు నేరం జరిగిన ప్రదేశంలో ఆధారాలు సేకరించేక్రమాన్ని వీడియో చిత్రీకరించాలి. పిల్లలు, మహిళలపై నేరాల్లో బాధితులకు ప్రాథమిక చికిత్స లేదా పూర్తి వైద్యం ఉచితంగా అందించాల్సి ఉంటుంది. అత్యాచార నేరాల కేసుల్లో బాధితురాలి వాంగ్మూలాన్ని ఆడియో, వీడియో ద్వారా పోలీస్ లు నమోదు చేయాలి.మహిళలు, దివ్యాంగులు, దీర్ఘకాల వ్యాధిగ్రస్థులతోపాటు 15ఏళ్ల లోపు పిల్లలు, 60 ఏళ్ల కంటే ఎక్కువ వయస్సు ఉన్నవారు పోలీస్ స్టేషను వెళ్లడం నుంచి మినహాయింపు ఉంటుంది. వారు నివాసం ఉన్న చోటే పోలీస్ల సాయం పొందవచ్చు. స్వల్ప నేరాలకు సంబంధించి నేరస్థులకు సమాజసేవ చేసే అవకాశాన్ని కొత్త చట్టాలు కల్పిస్తున్నాయి.బ్రిటిష్ వలస పాలన నాటి ఐపిసి, ఛార్జిషీట్, స్టేట్మెంట్లు ఇతర డాక్యుమెంట్లు,14 రోజుల్లోగా పొందవచ్చు. అరెస్ట్ సందర్భాల్లో, బాధితుడు తమ సన్నిహితులు, బంధువులకు, ఆ పరిస్థితిని తెలియజేసే హక్కు ఉంటుంది. తద్వారా తక్షణ సహాయం పొందేందుకు వీలు కలుగుతుంది. తీవ్రమైన నేరాల్లో ఫోరెన్సిక్ నిపుణులు తప్పనిసరిగా సంఘటన స్థలాన్ని పరిశీలించాలి.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.com

# అమరావతి

## గుంటూరు, ఉమ్మడి కృష్ణా

# అప్రమత్తంగా ఉండండి, భారీ వర్షాలపై హోంమంత్రి అనిత సమీక్ష..

## -ఏపీ ఎమర్జెన్సీ అలర్ట్ సెంటర్ విధులను మంత్రి అనితకు వివరించిన అధికారులు..



విజయవాడ జూన్ 28 (సూర్య వాస్తవం) : ద్రోణి ప్రభావంతో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం విజయవాడలోని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ కార్యాలయంలో అధిక వర్షాల ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, డీఆర్వోలతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ.. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం అలర్ట్ గా ఉండాలన్నారు. సమస్యలు ఏమైనా ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, సహాయక చర్యల కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలన్నారు. ఐఎండి అంచనాల ప్రకారం నైరుతి రుతుపవనాల ప్రభావంతో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదైయ్యే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గోదావరి, కృష్ణా నదీ పరివాహక జిల్లాల్లో క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడూ వరద ప్రవాహాన్ని పరిశీలిస్తూ తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జూన్ నెలలో ఇప్పటివరకు 12 జిల్లాల్లో అత్యధిక వర్షపాతం, 9 జిల్లాల్లో అధికం, 5 జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైందన్నారు. అల్లూరి సీతారామరాజు, శ్రీకాకుళం, కృష్ణా, విజయనగరం జిల్లాల్లో భారీ వర్షాలు నమోదైందన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధిలో అత్యధికంగా 184 మి.మీ అతిభారీ వర్షపాతం నమోదైందన్నారు. తరచూ వరదలు సంభవించే నదీపరివాహక ప్రాంతాల్లో చెరువులు, వాగుల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించాలని చెప్పారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలు, సంభవించే వరదలపై కూడా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధిక వర్షాల ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, డీఆర్వోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి అనిత సమీక్షించారు. తుఫాను ప్రభావంతో నదీపరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు వాగుల ద్వారా గోదావరి, వంశధార, నాగావళి తదితర నదుల్లోకి వరద నీరు చేరుతోందని అన్నారు. వర్షాలు, వరదలపై ఇప్పటికే అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎల్లో అలర్ట్ జారీ చేశారన్నారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ మాట్లాడుతూ.. వారం రోజులుగా జిల్లాలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయన్నారు. వర్షాలు, తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో దేవీపట్నం నదీపరివాహక ప్రాంతంలో వీఆర్వో, వీఆర్ఏలతో పాటు ఇతర అధికారులు అప్రమత్తమై ముందస్తు చర్యలు కూడా తీసుకున్నారని తెలిపారు. దెబ్బతిన్న రహదారుల పునరుద్ధరణకు చర్యలు చేపట్టారని, సహాయక చర్యల నిమిత్తం గ్రీవెన్స్ సెల్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్, శ్రీకాకుళం జిల్లా డీఆర్వోలు మాట్లాడుతూ.. అధిక వర్షాల నేపథ్యంలో అప్రమత్తమై ముందస్తు చర్యలు తీసుకున్నామని, ఎక్కడా కూడా ఎలాంటి సమస్యలు లేవని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి అనిత స్పందిస్తూ.. అధికారులు అలర్ట్ గా ఉండాలని, ఎప్పటికప్పుడు పరిస్థితులను తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ మాట్లాడుతూ.. భారీ వర్షాల వల్ల సంభవించే పరిస్థితులపై అధికారులంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎగువ ప్రాంతాలైన నాసిక్, భద్రాచలం వంటి ప్రాంతాల్లో వర్షాలు, వరదల పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. గొట్టా బ్యారేజీ వంటి తదితర వరద ప్రభావిత ప్రాంతాల్లో తహశీల్దార్లు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. స్టేట్ ఎమర్జన్సీ ఆపరేషన్ సెంటర్ ను మంత్రి అనిత స్వయంగా పరిశీలించగా 24/7 వాతావరణాన్ని పర్యవేక్షించే విధానాన్ని అధికారులు మంత్రికి వివరించారు. వాతావరణ పరిశోధన విభాగాలలోని వివిధ అంశాలను తెలిపారు. అత్యవసర సహాయక చర్యల కోసం ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అందుబాటులో ఉన్నాయన్నారు. విపత్తుల సమయంలో నిరంతరం పర్యవేక్షిస్తూ అలర్ట్స్ పంపే విధానాన్ని అధికారులు మంత్రికి విశదీకరించారు. కామన్ అలెర్ట్ ప్రోటోకాల్ , ఏపీ అలెర్ట్ సెంటర్ ద్వారా ప్రజలకు హెచ్చరిక సందేశాలు ఏవిధంగా చేరుతాయో ప్రత్యక్షంగా చూపించారు. కమ్యూనికేషన్ వ్యవస్థ దెబ్బతిన్నప్పుడు వినియోగించే శాటిలైట్ ఫోన్స్, శాటిలైట్ బేస్డ్ మొబైల్ డేటా వాయిస్ టెర్మినల్, వాకీటాకీ, వి-శాట్ కమ్యూనికేషన్ వ్యవస్థల గురించి మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా.. విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు, సిబ్బంది పనితీరును మంత్రి ప్రశంసించారు. అనంతరం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంపును మంత్రి అనిత ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విపత్తుల నిర్వహణ శాఖ ఈడీ సి.నాగరాజు, సంస్థ అధికారులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ఇటు శాఖల సమీక్షలు చేస్తూ.... అటు ప్రజల సమస్యలు తెలుసుకుంటూ...

- అధికారులతో శాఖలవారీగా సమీక్షలు
- ప్రజల నుంచి స్వయంగా వినతుల స్వీకరణ
- శుక్రవారం బిజీబిజీగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



తమ సమస్యలను చెప్పుకునేందుకు పార్టీ కార్యాలయానికి తరలివచ్చారు. వారందరి దగ్గర నుంచి పవన్ కళ్యాణ్ వినతులు స్వీకరించారు. సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

విజయవాడ జూన్ 28 (సూర్య వాస్తవం) : ఒక వైపు తనకు సంబంధించిన శాఖలపై సమీక్షలతో బిజీబిజీగా ఉంటూనే... మరోవైపు ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రాధాన్యత ఇస్తున్నారు. శుక్రవారం మంగళగిరి కేంద్ర కార్యాలయానికి సమస్యలతో ప్రజలు పోటెత్తడంతో స్వయంగా పవన్ కళ్యాణ్ గారే రంగంలోకి దిగారు. జనసేన పార్టీ కార్యాలయానికి వినతులు తీసుకొని వచ్చిన బాధితులతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడి వారి నుంచి వినతులు స్వీకరించారు. పరిష్కారానికి తగు హామీలను ఇచ్చారు. బాధితులు చెప్పిన కొన్ని సమస్యలు ఇవి. ప్రభుత్వం విడుదల చేసిన మెగా డీఎస్సీ నుంచి 1143 ఉపాధ్యాయ పోస్టులను మినహాయించాలని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బంది కోరారు. గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ఔట్ సోర్సింగ్ విధానంలో తాము బోధనలో ఉన్నామని తెలిపారు. 2022 పీఆర్సీ ప్రకారం వేతనాలు వచ్చేలా చూడాలని, ఔట్ సోర్సింగ్ ఉపాధ్యాయ వ్యవస్థకు కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్స్ అని పేరు మార్చాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం చేపట్టిన మెగా డీఎస్సీలోనే డ్రాయింగ్, క్రాఫ్ట్, మ్యూజిక్ ఉపాధ్యాయుల నియామకం కూడా చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ నిరుద్యోగ ఉపాధ్యాయుల సంఘం కోరింది. 1986 నుంచి ఈ పోస్టులు భర్తీ చేయడం లేదని విన్నవించింది. ప్రమాదవశాత్తు ఇళ్లు కాలిపోవడం వల్ల తన కుమార్తె సర్టిఫికెట్లతో పాటు ఆమె చదువుకోసం దాచిపెట్టిన డబ్బులు కాలిపోయాయని ముమ్మిడి మహేశ్వరి అనే మహిళ కన్నీరు పెట్టుకున్నారు. తమ కుమార్తెను చదువులకి సాయం అందించాలని కోరారు. పలువురు దివ్యాంగులు

# సిఎం చంద్రబాబు నాయుడుతో మంగళగిరి ఎయిమ్స్ డైరెక్టర్ భేటీ

- ఎయిమ్స్ సమస్యలను సిఎంకు వివరించిన డైరెక్టర్ డా.మధబానందకర్
- సాధ్యమైనంత త్వరలో సమస్యలు పరిష్కారం చేస్తామని ముఖ్యమంత్రి హామీ



అమరావతి జూన్ 28 (సూర్య వాస్తవం) :మంగళగిరి ఎయిమ్స్ ను దేశంలో టాప్-3 స్థానంలో ఉంచేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని, రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో రూ.1,618 కోట్ల కేంద్ర నిధులతో ఎయిమ్స్ ఏర్పాటు అయ్యింది. ఎయిమ్స్ నిర్మాణానికి అవసరమైన భూములు, అనుమతులు ఇచ్చి నాటి తెలుగుదేశం ప్రభుత్వం వేగంగా పనులు పూర్తి చేసింది. అయితే 2019లో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తరవాత ఈ ప్రతిష్టాత్మక సంస్థను సమస్యలు చుట్టుముట్టాయి. రాష్ట్ర ప్రభుత్వ పరంగా ఇవ్వాల్సిన చేయూత ఇవ్వకపోవడం, మౌళిక సదుపాయాలు కల్పించకపోవడంతో ఎయిమ్స్ సమస్యల భారిన పడింది. ఈ రోజు సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసిన ఎయిమ్స్ డైరెక్టర్ డా.మధబానందకర్ సంస్థ సేవలపై వివరించారు. ప్రస్తుతం తాము ఎదుర్కొంటున్న సమస్యలను సిఎం దృష్టికి తెచ్చారు. ముఖ్యంగా తీవ్ర నీటి కొరతతో సేవలను విస్తరించలేక పోతున్నాం అని తెలిపారు. నీటి సమస్య పరిష్కారం కోసం తలపెట్టిన పైప్ లైన్ పనులు కూడా ఆగిపోయాయని తెలిపారు. రోజుకు 7 ఎంఎల్ డి నీరు అవసరం పడగా...ప్రస్తుతం ట్యాంకర్ల ద్వారా కేవలం 2 ఎంఎల్ డి నీరు మాత్రమే అందుబాటులో ఉంటుందని డైరెక్టర్ వివరించారు. అటవీ భూమిగుండా పైప్ లైన్ నిర్మాణం విషయంలో సమస్యలు ఉన్నాయని ఆయన తెలిపారు. అదే విధంగా విద్యుత్ సరఫరా విషయంలో కూడా ఉన్న సమస్యలు సిఎం దృష్టికి తెచ్చారు. 192 ఎకరాలకు గాను 182 ఎకరాలు సంస్థ కోసం ఇచ్చారని మరో 10 ఎకరాలు ఇస్తే ఎయిమ్స్ విస్తరణ పనులు చేస్తామని సిఎంకు డైరెక్టర్ వివరించారు. ఎయిమ్స్ లో అందుతున్న సదుపాయాలపై ఒకసారి వచ్చి పరిశీలించాలని సీఎం చంద్రబాబు నాయుడుని డైరెక్టర్ ఆహ్వానించారు. ప్రతిష్టాత్మక ఎయిమ్స్ సమస్యల వలయంలో చిక్కుకుపోవడంపై సిఎం ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో దీనిపై పూర్తి స్థాయి సమీక్ష చేసి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. 5 ఏళ్ల పాటు గత ప్రభుత్వం కనీసం నీటి సమస్య తీర్చకపోవడంపై ఆయన విస్మయం వ్యక్తం చేశారు. సాంకేతిక, ఆర్థిక సమస్యలతో ఎయిమ్స్ కు తాగునీటి సరఫరా చేసే పనులు నిలిచిపోవడం సరికాదని సీఎం అన్నారు. సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని సీఎం హామీ ఇచ్చారు.

## అన్న క్యాంటీన్‌లు పునరుద్ధరణకు రూ.189 కోట్లు!



అమరావతి ప్రత్యేక ప్రతినిధి (సూర్య వాస్తవం ): పేదల ఆకలి బాధలు తీర్చే అన్న క్యాంటీన్ల పునరుద్ధరణకు తక్షణం రూ.189.22కోట్లు అవసరమని పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ అంచనాలు వేసింది. ఆర్థికశాఖకు పంపిన ప్రతిపాదనలకు ఆమోదం రాగానే పనులు ప్రారంభించి సాధ్యమైనంత త్వరగా వాటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు భావిస్తున్నారు. తొలి దశలో 183 క్యాంటీన్ల పునరుద్ధరణకు రూ.189.22 కోట్లు అవసరమని ఇంజినీర్లు అంచనాలు వేసి ఆర్థికశాఖకు నిధుల కోసం ప్రతిపాదించారు.

# కూతురు జోలికి రావద్దన్న తండ్రిని నడిరోడ్డుపై హత్య చేసిన యువకుడు..!

## విజయవాడలో జరిగిన దారుణం..!!



అమరావతి ప్రత్యేక ప్రతినిధి (సూర్య వాస్తవం) : కన్న కుమార్తె ఎదురుగానే కర్కశంగా హతమార్చాడు. బృందావన్ కాలనీలో గురువారం రాత్రి ఈ ఘటన జరిగింది..భవానీపురంలోని చెరువు సెంటర్‌కు చెందిన కె.శ్రీరామచంద్రప్రసాద్ (56) బృందావన్ కాలనీలో కిరాణా షాపు నిర్వహిస్తున్నాడు. నిత్యం భవానీపురం నుంచి రాకపోకలు సాగిస్తున్నాడు. ఆయన కుమార్తె దార్శిని ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువు తోంది. విద్యాధరపురానికి చెందిన గడ్డం శివమణికంఠ విజ్ఞాన్ విహార్ స్కూల్లో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. మణికంఠకు ఇన్‌స్టాలో దార్శినితో పరిచయం ఏర్పడింది. నాలుగేళ్లుగా ప్రేమించుకుంటు న్నారు. ఈ విషయం తెలిసిన శ్రీరామచంద్రప్రసాద్ కుమార్తెను హెచ్చరించాడు. బాగా చదువుకుని జీవితంలో స్థిరపడాలన్నాడు. తన కుమార్తె జోలికి రావద్దని మణికంఠను హెచ్చరించాడు. దీంతో కొద్దిరోజులుగా దార్శిని అతడిని పక్కనపెట్టింది. పెళ్లి చేసుకోవాలని మణికంఠ చేసిన ప్రతిపాదనను తిరస్కరించింది. దీనిపై శ్రీరామచంద్రప్రసాద్ కొంతమందిని తీసుకుని మణికంఠ ఇంట్లో పంచాయితీ పెట్టాడు. ఆ తర్వాత మణికంఠ ఇంట్లో రోజూ గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో మణికంఠ తల్లి గురువారం ఇల్లు విడిచి వెళ్లిపోయింది. దీంతో మణికంఠ పగ పెంచుకున్నాడు.గురువారం శ్రీరామచంద్రప్రసాద్ కుమార్తెను తీసుకుని బృందావన్ కాలనీలోని కిరాణా షాపునకు వచ్చాడు. రాత్రి 9 గంటల సమయంలో షాపు మూసేసి ఇద్దరూ ఇంటికి బయల్దేరారు. పగతో రగిలిపోతున్న మణికంఠ కత్తి తీసుకుని బృందావన్ కాలనీకి వచ్చాడు. షాపునకు 100 మీటర్ల దూరంలో ఉన్న ఓ చెట్టు కింద నిలబడ్డాడు. తండ్రీకూతుళ్లు స్కూటర్‌పై వస్తుండగా, ఎదురుగా వెళ్లి బైకుతో ఢీ కొట్టాడు. కిందపడిపోయిన శ్రీరామచంద్రప్రసాద్‌పై కత్తితో వేటు వేశాడు. రోడ్డుపై పడిన తండ్రిని దార్శిని పక్కకు తీసుకెళ్లి కూర్చోబెట్టగానే మళ్లీ నరికాడు. దార్శిని ఎంత ఆపినా విచక్షణ లేకుండా నరికాడు. ఆ తర్వాత ఆమెను బెదిరించాడు. తనతో తిరిగిన వీడియోలు సోషల్ మీడియాలో పెడతానని హెచ్చ రించాడు. చుట్టుపక్కల వారు రాగానే పరారయ్యాడు. శ్రీరామచంద్రప్రసాద్‌ను వెంటనే ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే చనిపోయినట్టు వైద్యులు ధ్రువీకరించారు. మృతదేహాన్ని ప్రభుత్వాసు పత్రి మార్చురీకి తరలించారు. కేసును కృష్ణలంక ఇన్‌స్పెక్టర్ ఆకుల మురళీకృష్ణ దర్యాప్తు చేస్తున్నారు.

## పార్టీకి ప్రభుత్వానికి వారధి లాగా పని చేయండి :మంత్రి

అమరావతి జూన్ 28 (సూర్య వాస్తవం) : ఏపీ టిడిపి నూతన అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన పల్లా శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీకి - ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ, ప్రజాసంక్షేమానికి కృషి చేయాలని మంత్రి నారా లోకేష్ ఆకాంక్షించారు. టిడిపి కేంద్ర కార్యాలయం మంగళగిరి ఎన్టీఆర్ భవన్‌లో శుక్రవారం నూతన అధ్యక్షుడి బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. పార్టీ అధ్యక్షుడిగా బీసీ నేత పల్లా శ్రీనివాసరావుని ఎంపిక చేయడం తెలుగుదేశం పార్టీ బీసీలకు ఇచ్చే ప్రాధాన్యతకు మరో నిదర్శనం అని పేర్కొన్నారు. నేతలు-కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరుతూ మంత్రి లోకేష్ నూతన అధ్యక్షుడికి అభినందనలు తెలిపారు.

## శ్రీ చైతన్య స్కూల్ సీబీఎస్ఈకి సంబంధించిన కార్యాలయం సీజ్

హైదరాబాద్ జూన్ 28 (సూర్య వాస్తవం) : రంగా రెడ్డి జిల్లా... ఎల్బీనగర్ నియోజకవర్గం లోని హస్థినాపురం డివిజన్లో జెడ్పీ రోడ్ లో గల శ్రీ చైతన్య స్కూల్‌లో సీబీఎస్ఈ సిలబస్ లేకుండా అడ్మిషన్స్ చేశారంటూ బీసీ యువజన సంఘం నేతలు, విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ఆందోళనకు దిగారు. సమాచారం అందుకున్న విద్యాశాఖ అధికారులు సీబీఎస్ఈ కార్యాలయాన్ని సీజ్ చేశారు. స్టేట్ గవర్నమెంట్ అనుమతి తీసుకొని సీబీఎస్ఈ సిలబస్ అనుమతి లేకుండానే మా దగ్గర నుండి వేలాది రూపాయలు ఫీజు రూపేనా తీసుకున్నారని స్కూల్ ప్రిన్సిపాల్ ని విద్యార్థిని తల్లిదండ్రులు నిలదీశారు. మరోవైపు విద్యాశాఖ అధికారులు కూడా సీబీఎస్ఈ సిలబస్ లేదంటూ నోటీసులు కూడా గోడలకు అందించడం జరిగింది. తల్లిదండ్రులు మాత్రం మాకు ఇలాంటి విషయాలు ఏమీ చెప్పకుండా మా పిల్లల భవిష్యత్తుతో స్కూల్ యాజమాన్యం చెలగాట మారుతుంది అంటూ ఆందోళనకు దిగారు. కాగా బీసీ యువజన సంఘం నేతలు మాత్రం ఈ స్కూల్ని వెంటనే సీజ్ చేయాలంటూ దీనిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవాలని బీసీ సంఘం నేతలు ఆరోపిస్తున్నారు.

## మత్తుకు యువత దూరంగా ఉండాలి:మంత్రి జూపల్లి

హైదరాబాద్ జూన్ 28 (సూర్య వాస్తవం) : అంతర్జాతీయ మారక ద్రవ్యాల దురాలవాటు – అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భం గా శిల్ప కళా వేదికలో మత్తుకు యువత దూరంగా ఉండాలి డ్రగ్ రహిత తెలంగాణా అనే నినాదంతో పోలీస్ శాఖా ఆద్వర్యంలో బాలిక లు నృత్య ప్రదర్శన సభికులన్దరిని ఆకట్టుకుంది ఈ కార్యక్రమానికి మంత్రి జూపల్లి కృష్ణ రావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన ప్రస్తుత యువత మాదకద్రవ్యాల మత్తులో తమ విలువైన బంగారు భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారు. కాబట్టి యువత ఈ విషయాలలో ఎంతో జాగ్రత్తగా వహించి తమ భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని హెచ్చరించారు. మానవ ద్రవ్యాల దురలవాట్ల పై చిన్నారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనను మంత్రి అభినందించారు.

## పీవీ చరిత్రను నేటి యువత చదువుకోవాలి

### మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

హైదరాబాద్ జూన్ 28 (సూర్య వాస్తవం) : ప్రపంచ వ్యాప్తంగా పివి నరసింహారావు జయంతి వేడుకలు జరుగుతున్నాయి. పీవీ నరసింహారావు అనే నేత ఒక చరిత్ర. గ్రామీణ ప్రాంతం నుంచి ప్రధానిగా ఎదిగి దేశానికి ఎనలేని సేవ చేశారు. పీవీ ఆర్థిక సంస్కరణ వల్ల ఇవ్వాళ దేశం ఇలా అభివృద్ధి చెందింది. పీవీ ఖ్యాతిని కేసీఆర్ గుర్తించి...ఎన్నో కార్యక్రమాలు చేశారు. పీవీ కి భారత రత్న ఇవ్వాలని కేసీఆర్ డిమాండ్ చేశారు...కేంద్రం ఇచ్చింది. పీవీ చరిత్రను నేటి యువత చదువుకోవాలి. ఆనాటి పివి నిర్ణయాలే ఈ రోజు ఉన్న ప్రభుత్వాలు పాలన ముందుకి సాగుతోందని అన్నారు.

## ఆర్టీయే ఉద్యోగుల నిరసన

హైదరాబాద్ జూన్ 28 (సూర్య వాస్తవం) : హైదరాబాద్ ఖైరతాబాద్ లో రవాణశాఖ కార్యాలయంలో జేటీసీ రమేష్ పై ఆటో యూనియన్ నేత దాడిపై నిరసనగా ఉద్యోగులు పెన్ డౌన్ చేసి నిరసన చేపట్టారు. జాయింట్ ట్రాన్స్ పోర్టు కమిషనర్ రమేశ్ పై దాడి ఖండిస్తూ... రాష్ట్రవ్యాప్తంగా రవాణా శాఖ ఉద్యోగులు నిరసన తెలిపారు. హైదరాబాద్ లో గురువారం జేటీసీ రమేష్ పై.. ఆటో యూనియన్ నేత ఒకరు దాడి పాల్పడ్డారు. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన రవాణా శాఖ ఉద్యోగులు.. రాష్ట్రవ్యాప్తంగా పెన్ డౌన్ పిలుపునిచ్చారు. ఐతే.. ఉన్నతాధికారులతో చర్చల అనంతరం పెన్ డౌన్ విరమించుకుని... కార్యాలయాల వద్ద ఆందోళనలు నిర్వహించారు. భవిష్యత్తుల్లో ఇలాంటి ఘటనలు జరగకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ ఉద్యోగులు డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నిరసన

అల్వాల్ జూన్ 28 (సూర్య వాస్తవం) : అల్వాల్ సర్కిల్ పరిధిలోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డీ మౌన దీక్ష చెపట్టారు. ఇంద్రగాంధీ చౌరస్తాలో ఉదయం సాయంత్రం సమయంలో ప్రమాదలకు గురవుతున్నారని ట్రాఫిక్ ను నియత్రించాలని ఎన్నోసార్లు అధికారులకు చెప్పిన పటించుకోవడం లేదని మౌన దీక్ష చేస్తున్నానని అయన అన్నారు. ఇందిరాగాంధీ చౌరస్తా వద్ద ట్రాఫిక్ ను వెంటనే పరిష్కరించాలని ఇంద్ర గాంధీ విగ్రహం వద్ద బైఠాయించి నినాదాలు చేశారు. అధికారులు వెంటనే స్పందించి సమస్యను తీర్చే వరకు నిరసన చేపడుతామన్నారు....

## సింగరేణి ప్రాంతంలో బొగ్గు అంబేద్కర్ బొమ్మ వద్ద సిపిఎం నిరసన

భూపాలపల్లి జూన్ 28 (సూర్య వాస్తవం) : బొగ్గు బ్లాక్ లను సింగరేణికే అప్పగించాలి సిపిఎం డిమాండ్ సిపిఎం ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ బొమ్మ దగ్గర బొగ్గు బావుల ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని, సింగరేణికే బొగ్గు బావులను కేటాయించాలని, సింగరేణి ప్రాంతంలో బొగ్గు బ్లాక్ లను వేలం వేయరాదని, బొగ్గు బావులను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడాన్ని ఆపాలని, సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, సింగరేణి కాంటాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు బొమ్మ దగ్గర నిరసన కార్యక్రమం జరిగింది. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం జయశంకర్ భూపాలపల్లి జిల్లా నాయకులువెలిశెట్టి రాజయ్య,గుర్రం దేవేందర్, ఆతుకూరి శ్రీకాంతు, మాట్లాడుతూ, కేంద్రంలోని మోడీ సర్కారు దేశవ్యాప్తంగా బొగ్గు రంగంలో ఉన్న 67 బొగ్గు బ్లాకులను వేలంపాట ద్వారా కార్పొరేట్ శక్తులకు అప్పగించడం కోసమే వేలం పాటలు వేస్తుంది. అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రంలోని మందమర్రి ఏరియాలో ఉన్న శ్రావణ్ పెల్లి కార్పొరేట్ శక్తులకు ఇవ్వడానికి వేలం వేసింది. అతి వేలంపాటను వెంటనే నిలుపుదల చేయాలని, సింగరేణికి బొగ్గు బ్లాక్ లను అప్పగించాలని డిమాండ్ చేశారు.

# పారిపోయిన గిరిధర్ను ప్రజలు ఎప్పటికీ క్షమించరు

హైదరాబాద్ జూన్ 28 (సూర్య వాస్తవం) : జూన్ 4న దండకారణ్య స్పెషల్ జనరల్ కమిటీ సభ్యుడు మరియు వెస్ట్ సబ్ జోనల్ బ్యూరో సభ్యుడు గిరిధర్ మరియు అతని భార్య సౌత్ గడ్చిరోలి డివిజన్ కమిటీ కార్యదర్శి సంగీత పార్టీ నుండి సమాచారం లేకుండా పారిపోయి గడ్చిరోలి జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోయారు. గిరిధర్ పార్టీకి రాసిన లేఖలో.. నేటి పరిస్థితుల్లో నేను ఉద్యమాన్ని నడిపించలేకపోతున్నానని రాశారు. దీంతో గత 28 ఏళ్లుగా గడ్చిరోలిలో విప్లవోద్యమంలో పాల్గొంటూనే దశలవారీగా దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీకి చేరుకున్నాం.. పోలీసుల ఎదుట లొంగిపోవాలని నిర్ణయించుకున్నాం. సంగీత గత 23 సంవత్సరాలుగా విప్లవోద్యమంలో పలు బాధ్యతలు నిర్వహిస్తూ డివిజన్ కమిటీ కార్యదర్శిగా ఎదిగారు. అయితే ఇప్పుడు వారిద్దరూ తమ విప్లవ జీవితాన్ని విడిచిపెట్టి, ఇబ్బందులకు భయపడి పారిపోయి, తమ స్వార్థం కోసం, తమ స్వార్థం కోసం ప్రజలకు మరియు పార్టీకి ద్రోహం చేయడం చాలా ఖండించదగినది. వారిద్దరి ప్రజావ్యతిరేక మరియు పార్టీ వ్యతిరేక చర్యను ఖండిస్తూ, అలాంటి పరారీలో ఉన్న వ్యక్తిని ఎప్పటికీ క్షమించవద్దని మా పార్టీ కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మావోయిస్ట్) వెస్ట్ సబ్ జోనల్ బ్యూరో ప్రజలను అభ్యర్థిస్తోంది. వారిద్దరూ గడ్చిరోలి జిల్లా విప్లవ చరిత్రలో చెత్తబుట్టలో పడేసిన ఎందరో పరారీలో చేరారు. గడ్చిరోలి జిల్లా విప్లవ చరిత్రలో 1980 నుంచి ఇప్పటి వరకు వందలాది మంది ప్రజల కోసం తమ రక్తాన్ని ధారపోసి తమ విలువైన ప్రాణాలను అర్పించారు. కామ్రేడ్ పెద్ది శంకర్ నుండి కామ్రేడ్లు జోగన్న, మలేష్, వినయ్, బసు వరకు ఎందరో యోధులు తమ రక్తంతో తమ ధైర్యాన్ని ప్రదర్శించి గడ్చిరోలి విప్లవ చరిత్రలో కొత్త అధ్యాయాన్ని జోడిస్తున్నారు. విప్లవోద్యమంలో ఎన్నో ఒడిదుడుకులు, కష్టకాలాలను ఎదుర్కొని చివరి శ్వాస వరకు ప్రజల కోసం, ప్రజల కోసం పనిచేశారు. ఈ వ్యక్తులు ప్రజల ప్రేమ మరియు విశ్వాసాన్ని గెలుచుకున్నారు. ప్రజలు విప్లవం కోసం వారు చేయగలిగినదంతా చేసారు మరియు చేస్తున్నారు. ఈ సుదీర్ఘ కాలంలో చాలా మంది దుష్టశక్తుల బారిన పడ్డారు. ఈ ప్రజలందరూ అనేక సమస్యలను ఎదుర్కొన్నారు మరియు ఎదుర్కొంటున్నారు. పోలీసుల దౌర్జన్యానికి కొందరు ప్రాణాలు కూడా పోగొట్టుకున్నారు. ఆ ప్రజలందరి త్యాగం, సహకారం వల్లనే జిల్లా విప్లవోద్యమం ముందుకు సాగుతోంది. కానీ మధ్యమధ్యలో గిరిధర్ లాంటి పరారీలో ఉన్న ద్రోహం వల్ల విప్లవోద్యమం చాలా సమస్యలను ఎదుర్కొంటోంది. కష్టమైన మరియు పొడవైన మార్గం గుర్రం యొక్క బలాన్ని పరీక్షిస్తుంది. అదేవిధంగా, దీర్ఘకాలిక ప్రజాయుద్ధం ప్రతి విప్లవకారుడిని పరీక్షిస్తుంది. ఈ పరీక్షలో దృఢంగా మరియు నిజాయితీగా ఉండేవారు కష్టాలను నిర్భయంగా ఎదుర్కొంటారు. విప్లవాన్ని విజయవంతం చేసేవారు వీరే. నేడు, పరారీలో ఉన్న గిరిధర్ ను ప్రజలు క్షమించరని మావోయిస్టు పార్టీ పేర్కొంది.

# పీవీ ఆర్థిక సంస్కరణలతోనే దేశాభివృద్ధి

### –జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్




హైదరాబాద్ జూన్ 28 (సూర్య వాస్తవం) : పీవీ ఆర్థిక సంస్కరణలతోనే దేశాభివృద్ధి జరిగిందని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ అన్నారు. శుక్రవారం మాజీ ప్రధాని, బహుబాషాకోవిదుడు,పీవీ నరసింహరావు జయంతిని పురస్కరించుకుని మంథని పట్టణంలోని పీవీ కాంస్య విగ్రహానికి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు ఆర్థిక సంస్కరణలు తీసుకు వచ్చి దేశ ఆర్థిక వ్యవస్థలో మార్పులు తీసుకువచ్చిన ఘనత పీవీకే దక్కిందన్నారు. పీవీ మరణిస్తే ఆయనకు కాంగ్రెస్ పార్టీ సరైన గౌరవం ఇవ్వలేదని, ఆయన అంత్యక్రియలు చేయకుండా పార్థివ దేహాన్ని పూర్తిగా కాలకుండా అవమానపర్చారని అన్నారు. పీవీ సామాజికవర్గానికి చెందిన వారు మంథని నియోజకవర్గంలో ఆయన పేరుతో ఎదిగి అనేక పదవులు పొందారే కానీ ఏనాడు పీవీ గురించి ప్రజలకు చెప్పలేదని, కనీసం పీవీ చిత్రపటాన్ని ప్రజలకు చూపించకుండా అవమానపర్చారని విమర్శించారు. అట్టడుగు వర్గాల కోసం త్యాగాలు చేసిన మహనీయులను చూపించాల్సిన బాధ్యతను గత పాలకులు తీసుకోకపోగా వారిని అవమానించారని,కానీ బీసీ సామాజికవర్గం నుంచి వచ్చిన తాను ఇక్కడ మహనీయుల చరిత్రను చాటి చెప్పడంతో పాటు మంథని ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసిన చరిత్ర మాదేనన్నారు. కేవలం కాంగ్రేసేతరులు మాత్రమే పీవీని గౌరవించారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మంథని జెడ్పిటిసి తగరం సుమలత, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, నాయకులు తగరం శంకర్ లాల్, బత్తుల సత్యనారాయణ, వేల్పుల గట్టయ్యలతో పాటు పలువురు పాల్గొన్నారు

# ఏబీవీపీ నేతల అందోళన..అరెస్టు

హైదరాబాద్ జూన్ 28 (సూర్య వాస్తవం) : సంవత్సరాల తరబడి ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలు ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ, సమస్యలపైన నిత్యం విద్యార్థి పరిషత్ నుండి అధికారులకు వినతి పత్రాలు అందజేసినప్పటికీ పట్టించుకోవడంలేదని ఏబీవీపీ నేతలు ఆరోపించారు. ఒకవైపు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేక సరిపడ అధ్యాపకులు లేక నానా అవస్థలు పడుతుంటే మరొకవైపు ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాలలు లక్షలకు లక్షలు ఫీజులు దండుకుంటున్న వైనం. ఇవేవీ పట్టించుకోనటువంటి ప్రభుత్వం కేవలం చర్యలు తీసుకుంటామంటూ హామీలు ఇస్తూ చేతులు దులుపుకుంటుంది. అక్రమాలకు పాల్పడిన ప్రైవేటు, కార్పోరేట్ విద్యాసంస్థలపైన చర్యలు తీసుకుంటామంటూ,ఫీజు నియంత్రణ చట్టం అమలు చేస్తామంటూ హామీలు ఇస్తున్నారు తప్ప అమలు చేయడం లేదు. ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల ఫీజుల దోపిడిని అరికట్టడంలో మరియు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడంలోసర్కార్ విఫలమైందని వారు ఆరోపించారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయాన్ని ముట్టడి చేసారు. విద్యార్థులు పోలీసులకు తీవ్ర ఉద్రిక్తత పరిస్థితి ఏబీవీపీ నాయకులను అరెస్ట్ చేసి బేగంబజార్ పోలీస్ స్టేషన్ కి తరలించారు.

# పీవీకి నివాళుల్పించిన మంత్రి పొన్నం



హైదరాబాద్ జూన్ 28 (సూర్య వాస్తవం) : హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా లో మాజీ ప్రధాని, భారత రత్నా పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మంత్రి పొన్నం ప్రభాకర్ నివాళులు అర్పించారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు , కార్యకర్తలు పాల్గోన్నారు.మంత్రి మాట్లాడు తూ తెలంగాణ ముద్దు బిడ్డ , హుస్నాబాద్ నియోజకవర్గ ముద్దు బిడ్డ పీవీ నరసింహా రావు. ఈదేశానికి ,ప్రపంచానికి ఎంతోపేరు తెచ్చిన వ్యక్తి. వారి జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పిస్తున్న. వంగర లో జన్మించిన వ్యక్తి పీవీ నరసింహారావు. పీవీ నరసింహారావు దేశ ప్రధానిగా భూ సంస్కరణలు , ఆర్థిక సంస్కరణలు తేవడం వల్ల ప్రపంచంలో ఆర్థిక శక్తిగా ఎదుగుతుంది.. వారు చూపిన మార్గదర్శకంలో మేమంతా నడవాలని కోరుకుంటున్న. నవోదయ ,కేంద్రీయ విద్యాలయాల తెచ్చి విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులు తెచ్చిన వ్యక్తి.. విద్యకు ప్రాధాన్యత తెచ్చిన వ్యక్తి. అయన దేశ ప్రధానిగా చేసిన సేవలు గుర్తు చేసుకుంటూ వారికి ఘనంగా నివాళులు అర్పిస్తున్నానని అన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్న

హైదరాబాద్ జూన్ 28 (సూర్య వాస్తవం) : ఖాతా వాగులో నుండి అక్రమంగా ట్రాక్టర్లో ఇసుక రవాణా చేస్తున్న పరమేశ్వర్, ట్రాక్టర్ నెంబర్ టీఎస్36ఇ–4944, వి. మహేందర్, ట్రాక్టర్ నెంబర్ టీఎస్36ఓ–8126, జి. పరమేశ్వర్ రెడ్డి, ట్రాక్టర్ నెంబర్ టీఎస్36ఇ–8077, పై ముగ్గురి నివాసం ఖాతా గ్రామం, మూడు ట్రాక్టర్లలో ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, రాజగోపాలపేట పోలీసులు ఖాతా గ్రామ శివారులో పట్టుకొని కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించిన రాజగోపాలపేట పోలీసులు.

పేకాట, జూదం, గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయించిన కలిగి ఉన్న చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ ఆఫీసర్స్ 8712667445 ఆఫీసర్స్ 8712667447, 8712667446, నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు.

## మహిళా రైతు గుండెపోటుతో మృతి

కొలిమిగుండ్ల, జూన్ 28 (సూర్య వాస్తవం) : కొలిమిగుండ్ల మండలం లోని కోరుమానుపల్లె గ్రామంలో తలారి మునెమ్మ అనే మహిళా రైతు వ్యవసాయం చేసుకుని జీవనం సాగిస్తున్నదని అగస్మా త్తుగా గుండెపోటు వచ్చి శుక్రవారం మరణించింది. విషయం తెలుసుకు న్న మృతురాలి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. నిరుపేద కుటుంబం కావడంతో కుటుంబాన్ని పోషించాలంటే చాలా ఇబ్బందిక రంగా ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. మృతురాలి కుటుంబ సభ్యులను ప్రభుత్వం సహాయం చేసి వారిని ఆదుకోవాలని గ్రామస్తులు, మృతురాలి కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు.

## కల్కి వరల్డ్ వైడ్ ఫస్ట్ డే కలెక్షన్స్ రూ.191.5కోట్లు

హైదరాబాద్ జూన్ 28 (సూర్య వాస్తవం) : ప్రభాస్ నటించిన కల్కి సినిమా బాక్సాఫీస్ ను షేక్ చేస్తోంది. ఫస్ట్ డే కలెక్షన్లపై నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్ అధికారిక ప్రకటన చేసింది. ప్రపంచ వ్యాప్తంగా రూ. 191. 5కోట్లు రాబట్టినట్లు వెల్లడించింది. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో కల్కి తెరకెక్కింది. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకొణె, దుల్కర్ సల్మాన్, విజయ్ దేవరకొండ వంటి స్టార్లు నటించారు..

## భూ కుంభకోణం కేసులో హేమంత్ సోరేన్ కు జార్ఖండ్ హైకోర్టు బెయిలు

రాంచీ జూన్ 28 (సూర్య వాస్తవం) : జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరేన్ కు జార్ఖండ్ హైకోర్టు భూ కుంభకోణం కేసులో బెయిలు మంజూరు చేసింది. ఇదిలావుండగా ఆయన తరపు లాయర్ అరుణభ్ చౌదరి కోర్టు ఆయన ఎలాంటి అపరాధం చేయలేదని భావించిందన్నారు. సోరేన్ పెట్టుకున్న బెయిల్ పై హైకోర్టు జూన్ 13 నిర్ణయాన్ని నిలిపి ఉంచింది.ప్రస్తుతం హేమంత్ సోరేన్ రాంచీలోని బిర్సాముండా జైలులో ఉన్నారు. ఆయన జార్ఖండ్ ముక్తి మోర్చా(జెఎం ఎం) కార్యనిర్వాహక అధ్యక్షుడు. సోరేన్ ను ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్(ఈడి) జనవరి 31న అరెస్టు చేసింది. ఇదిలావుండగా ఈడి తరపు న్యాయవాది ఎస్. వి. రాజు మాత్రం హేమంత్ సోరేన్ భూ అక్రమాలకు పాల్ప డ్డారని సాక్షులు ధ్రువీకరించారని అన్నారు.

## ఎంపి ఈటల ఇల్లు ముట్టడి

మేడ్చల్ జూన్ 28 (సూర్య వాస్తవం) : నీట్ పరీక్షతో పేద ప్రజలు ఇబ్బందులు గురయ్యారని ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు రాహుల్ యాదవ్ అన్నారు. నెట్ పరీక్ష అవకతవకలు చేసిన పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యార్థి సంఘాల పిలుపుమేరకు మల్కాజ్గిరి పార్లమెంట్ ఎంపీ ఈటెల రాజేందర్ ఇంటిని ముట్టడించామని చెప్పారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా దాదాపు 24 లక్షల మంది విద్యార్థుల జీవితాలను రోడ్డుపాలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రధాని మోడీ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడిన వారిని సిబిఐతో విచారణ చేయించి కఠినంగా శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘంల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

పరిగి జూన్ 28 (సూర్య వాస్తవం) : వికారాబాద్ జిల్లా పరిగి మండలం నస్కల్ గ్రామంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను సందర్శించారు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ జరిగిన విద్యార్థుల అస్వస్థతకు గురైన విషయం పై ఆరా తీశారు. కస్తూర్బా పాఠశాలలో ఆరోగ్యం విషయం విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుంచి నేరుగా పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి తనిఖీ చేసి విద్యార్థుల ఆరోగ్య విషయం వైద్యులను అడిగి తెలుసుకున్నారు జిల్లా కలెక్టర్.

## వికలాంగుల ఉద్యోగులకు జీతాలు రావడంలేదు

హైదరాబాద్ జూన్ 28 (సూర్య వాస్తవం) : మలక్ పెట్‌లోని వికలాం గుల సహకార సంస్థలో మూడు నెలలుగా జీతాలు లేక వికలాంగుల ఉద్యోగులు. ఇబ్బందులకు గురవుతున్నారు. గత మూడు నెలలుగా జీతాలు రావడంలేదు అని పలు మార్లు వినతిపత్రం ఇచ్చిన స్పందన లేదని సహకార సంస్థ ఉద్యోగులు సంగం అధ్యక్షుడు ఎస్.ఎన్ చారి ఆవేదన వ్యక్తం చేశారు. అసలే వికలాంగులం అ పై కుటుంబ పోర్షణ ఈబంధిగా మారింది కావున వెంటనే అధికారులు స్పందించి జీతాలు విడుదల చేయాలని కోరుతున్నారు.

## తెలంగాణ టూర్ కు ఏపీ డిప్యూటీ సీఎం

హైదరాబాద్ జూన్ 28 (సూర్య వాస్తవం) : శనివారం నాడు ఏపీ డిప్యూటీ సీఎం పవర్ కళ్యాణ్ కొండగట్టు ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేకపూజలు నిర్వహించనున్నారు. అయన పర్యటనకు తెలంగాణ జనసేన నేతలు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. తెలంగాణ జనసేన ప్రచారకమిటీ చైర్మెన్ సాగర్ కె నాయుదు మాట్లాడుతూ శనివారం ఉదయం 7గంటలకు మాదాపూర్ లోనీ తన నివాసం నుంచి కొండగట్టుకు పవన్ రోడ్డు మార్గాన బయలు దేరుతారు. పవన్ అభిమానులు, కార్యకర్తలు పోలీసులకు సహరించాలి. తెలంగాణలో జనసేన బలోపేతంపై ఫోకస్ పవన్ ఫోకస్ పెడతారు. తెలంగాణలో ప్రజా సమస్యలపై జనసేన తరుపున పోరాటం చేస్తాం. సిరిసిల్ల చేనేత కార్మికుల సమస్యలపై పవన్ కళ్యాణ్ మాట్లాడుతారు. జనసేన పార్టీ లేకుండా తెలుగు రాజకీయాలు ఉండవని అన్నారు. ఏపీలో జనసేన విజయం ప్రభావరం తెలంగాణపై ఉంటోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ సహా.. ఇతర పార్టీల వారు జనసేనలో చేరుతారు. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పోయాలని పవన్ ను కోరుతాం. జనసేనలో పనిచేయటానికి యువత ఉత్సాహంగా ఉన్నారని అన్నారు.

## గంజాయి సేవించి జీవితం నాశనం చేసుకోవద్దు

రాజన్న సిరిసిల్ల జూన్ 28 (సూర్య వాస్తవం) : గతంలో గంజాయి సేవిస్తూ పట్టుబడిన వారికి తల్లిదండ్రుల సంక్షేమంలో కౌన్సెలింగ్. యువత డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై వారి భవిష్యత్తుని నాశనం చేసుకోవద్దు అని ఒక మంచి ఉద్దేశంతో సిరిసిల్ల పట్టణం రూరల్ సర్కిల్ పోలీస్ స్టేషన్స్ పరిధిలో గతంలో పలు సందర్భంల్లో గంజాయి సేవిస్తూ పట్టుబడి వారికి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.com

# రాయలసీమ

## కడప, అనంతపురం, చిత్తూరు

# పెన్షన్ల పంపిణీ పక్కాగా చేపట్టండి..!

### జూలై 1న ప్రతి ఒక్కరికి రూ 7వేలు పంపిణీ : ఎంపీడీవో ఎస్. సుగుణశ్రీ, తహసిల్దార్ ఉమారాణి

దువ్వూరు సూర్య వాస్తవం: ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీకి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పక్కగా నిర్వహించాలని మండల అభివృద్ధి అధికారి ఎస్. సుగుణ శ్రీ, తహసిల్దార్ ఉమారాణి లు మండలంలోని పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బందికి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన దువ్వూరులోని ఎంపీడీవో సభా భవనంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుగుణ శ్రీ తహసిల్దార్ ఉమారాణి లు మాట్లాడుతూ పెన్షన్ డిస్బర్సుమెంట్ గైడెన్స్ ప్రకారం పెంచిన పింఛన్లను జులై 1 వ తేదీన వాలంటీర్ల వ్యవస్థ తో కాకుండా సచివాలయ సిబ్బం దితోనే పెన్షన్ల పంపిణీ ఇంటి వద్దనే అందజేయాలని జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులు ఆదేశించారన్నారు. ఏవైనా మిగిలి పోయిన పెన్షన్లు ఉంటే జూలై 2 వ తేదీలోపు ఎట్టి పరిస్థితుల్లో అందించేయాలని అన్నారు. సచివాలయ ఎంప్లాయ్ లాగిన్ లో 50 మంది తో క్లస్టర్ మ్యాపింగ్ చేసుకోవాలన్నారు. సచివాలయ ఉద్యోగులు డెప్యూటేషన్ లో ఉన్నా, సిబ్బంది తక్కువగా ఉన్న చోట్ల ఇతర ప్రభుత్వ ఉద్యోగులను వినియోగించుకోవచ్చునని వీళ్ళకి లాగిన్స్ మండల ప్రజా పరిషత్ లాగిన్ లో ఉంటాయని తెలిపారు. జూలై 29వ తేదీన పంచాయతీ కార్యదర్శి, వెల్ఫేర్ అసిస్టెంట్ పెన్షన్ అమౌంట్ విత్ డ్రా చేసి సంబంధిత సిబ్బందికి అందించాలని అన్నారు. ఎన్టీఆర్ భరోసా పేరుతో పెన్షన్ అమౌంట్ ను 4000 కి పెంచడంతో పాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గత మూడునెలలకు ఏప్రిల్ నెల నుంచి ప్రతి నెల 1000 తో కలిపి జులై నెల 4000 తో సహా మొత్తం ప్రతి ఒక్కరికి



7000 రూపాయలు పెన్షన్ దారులకు పంపిణీ చేయాలనితెలిపారు. పెన్షనర్ల క్లస్టర్ మ్యాపింగ్ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సచివాలయాల పరిధిలో సిబ్బంది కొరతగా ఉన్నచోట్ల ఇతర ప్రభుత్వ అధికారులను నియమించుకొని పంపిణీ చేయా లని సూచించారు. విత్ డ్రా చేసిన నగుదును సచివాలయ సిబ్బంది సురక్షితంగా ఉంచుకొని జూలై 1 తేదీన తెల్లవారుజాము నుంచి జిల్లాలో పంపిణీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌కు ఘన స్వాగతం పలికిన తెదేపా శ్రేణులు

### – గ్రామ గ్రామాన ఘన స్వాగతం పలికిన టిడిపి నాయకులు

దువ్వూరు, సూర్య వాస్తవం : మొదటిసారిగా ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో ప్రమాణస్వీ కారం చేసి హైదరాబాద్ నుండి తన నియోజకవర్గానికి వస్తున్నటువంటి ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కు దువ్వూరు మండలంలోని ఇడమడక వద్ద ఉన్న జిల్లా సరిహద్దు వద్ద మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో మండల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. దారి పొడవునా వున్న గ్రామలల్లో కానగూడూరు, జిల్లెల్ల,ఏకోపల్లె, దువ్వూరు ,గుడిపాడు, తదితరు గ్రామాలలో శాసనసభ్యులు సుధాకర్ యాదవ్ కు ఘనస్వాగతం పలికారు .మండల కేంద్రంలోనూ తెలుగుదేశం శ్రేణులు క్రేన్ సహాయంతో భారీ గజమాలను సుధాకర్ యాదవ్ ను సన్మానించారు. గుడిపాడు చింతకుంట గ్రామాల మీదుగా ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ అభినందన యాత్ర కొనసాగింది ప్రతి గ్రామం వద్ద తెలుగుదేశం పార్టీ శ్రేణులు కార్యకర్తలు డిజె డాన్స్ లతో ఉత్సాహంగా బాణాసంచా కాల్చుతూ తమ అభిమాన నాయకునికి పెద్ద ఎత్తున స్వాగతం పలికి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ అభినందన యాత్ర మైదుకూరు మండల కేంద్రం నుండి చాపాడు మండలం ప్రొద్దుటూరు సరిహద్దు నాగులపల్లి గ్రామం వరకు ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ అభినందన యాత్ర సాగింది. యాత్రలో మండల టిడిపి కన్వీనర్ బోరెడ్డి వెంకటరమణారెడ్డి



,దువ్వూరు కమిటీ అధ్యక్షులు పాపినేని రాంబాబు తదితరులు పెద్ద ఎత్తున మండలంలోని కార్యకర్తలు అభిమానులు అన్ని గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# జూలై 1 నుంచి అమల్లోకి కొత్త న్యాయచట్టాలు

కడప బ్యూరో సూర్య వాస్తవం : జూలై 1 నుంచి కొత్త న్యాయచట్టాలు అమలులోకి రానున్నాయి. అవేంటే తెలుసుకుందాం. 1.బాధితుడు ఇకపై నేరుగా పోలీస్ స్టేషన్ కు వెళ్లకుండానే ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ ద్వారా జరిగిన సంఘటనపై ఫిర్యాదు చేయొచ్చు. 2.జీరో ఎఫ్ఎస్ఐఆర్ ప్రకారం ఎవరైనా పోలీస్ స్టేషన్ పరిధితో సంబంధం లేకుండా ఎక్కడైనా ఫిర్యాదు చేయొచ్చు. 3.అరెస్ట్ అయిన బాధితుడు ఆ విషయాన్ని తన స్నేహితులు, కుటుంబ సభ్యులు, బంధువులకు తన పరిస్థితి తెలియజేసే వీలుంటుంది. దీనివల్ల బాధితుడికి తక్షణసాయం లభించే వీలుంటుంది. 4.అరెస్ట్ వివరాలను స్థానిక పోలీస్ స్టేషన్తోపాటు జిల్లా ప్రధాన కేంద్రాల్లోనూ బహిరంగంగా ప్రదర్శిస్తారు. దీనివల్ల బాధితుల కుటుంబ సభ్యులు, స్నేహితులకు ముఖ్యమైన సమాచారం తెలిసే వీలుంటుంది. 5.హేయమైన నేరాల్లో వీడియోగ్రఫీ తప్పనిసరి. దీనివల్ల దర్యాప్తులో నాణ్యత పెరిగే అవకాశం ఉంది. 6.మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల్లో దర్యాప్తు రెండు నెలల్లోనే పూర్తికావాలి. బాధిత మహిళలు, చిన్నారులకు ఉచితంగా ప్రాథమిక చికిత్స, వైద్య చికిత్స అందించాల్సి ఉంటుంది. 7.సమన్లను ఇకపై నేరుగా వెళ్లి ఇవ్వాల్సిన పనిలేదు. ఆన్లైన్లో పంపించవచ్చు. 8.మహిళలపై నేరాల విషయంలో బాధితురాలి వాంగ్మూలాన్ని మహిళా మేజిస్ట్రేట్ ఎదుట నమోదు చేయాలి. వారు లేని పక్షంలో మహిళా సిబ్బంది సమక్షంలో పురుష మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పరచాలి. 9.బాధితులతోపాటు నిందితులకు కూడా ఎఫ్ఎస్ఐఆర్ కాపీ నకలును ఉ చితంగా అందిస్తారు. పోలీస్ రిపోర్ట్, చార్జిషీట్, స్టేట్మెంట్లు, ఇతర డాక్యుమెంట్లను రెండువారాల్లో పొందొచ్చు. 10.కేసు విచారణలో అనవసర ఆలస్యాన్ని నివారించేందుకు కోర్టులు గరిష్ఠంగా రెండు వాయిదాలు మాత్రమే మంజూరు చేయాలి. 11.సాక్షుల రక్షణ పథకాన్ని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు తప్పనిసరిగా అమలుచేయాలి. 12.అత్యాచార కేసుల్లో బాధితురాలి వాంగ్మూలాన్ని ఆడియో, వీడియో ద్వారా పోలీసులు నమోదు చేయాలి. 13.మహిళలు, దివ్యాంగులు, దీర్ఘకాల వ్యాధులతో బాధపడుతున్న వారితో పాటు 15 ఏళ్ళ లోపు పిల్లలు, 60 ఏళ్ళకు మించి వయసువున్న వారు పోలీస్ స్టేషన్ కు వెళ్లాల్సిన అవసరం లేదు. వారు తాము నివసిస్తున్న చోటే పోలీసుల సాయం పొందవచ్చును.


# అభివృద్ధి చేసి చూపిస్తా, కింగ్ మేకర్ ముక్కా

రైల్వే కోడూరు , సూర్య వాస్తవం: గత ప్రభుత్వం ఒత్తిత్తి మాటలతో కాలం గడిపిందని ప్రస్తుతం టిడిపి ప్రభుత్వం చెప్పిందే చేస్తుందని, అభివృద్ధికి నాంది పలుకుతుందని రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జి కింగ్ మేకర్ ముక్కరూపానంద రెడ్డి అన్నారు. శుక్రవారం రైల్వే కోడూరు పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధి కోసం చేపట్టిన పనులకు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నో సంవత్సరాలుగా అభివృద్ధి ఎరుగని రైల్వేకోడూరు ను అతి త్వరలో అభివృద్ధి దిశగా తీసుకువెళతానని ముక్క రూపానంద రెడ్డి అన్నారు. ముఖ్యంగా రైల్వే కోడూరు ఎన్నికలలో హామీలను అమలు చేయడంలో తిరుగులేని విజయభావుట ఎగరవేస్తామని అన్నారు. ఎన్నికల ముందు ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధికి నోచుకోలేదని ఉద్దేశంతో ప్రజల అభిష్టం మేరకు ప్రభుత్వం వచ్చిన నెలలోనే సంబంధిత రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశంతో ఆర్టీసీ బస్టాండును అభివృద్ధి చేసేందుకు కంకణ బద్ధులై పనిచేస్తున్నామని వారు తెలిపారు. ముఖ్యంగా వైసిపి ప్రభుత్వం ఉత్తుత్తి మాటలతో జీవోలతోనే సరిపెట్టిందని అందుకే వైసిపి ప్రభుత్వం గద్దె దించారని ఆయన అన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పూర్తిస్థాయిలో చెప్పిందే అమలు చేయడంలో ఆయన అనుభవజ్ఞులని రానున్న రోజుల్లో రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుంచుతామని ఆయన అన్నారు. రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఐదు మండలాలలో ప్రజల అభిష్టం మేరకు సమస్యలను దృష్టిలో ఉంచుకొని అంచెలంచెలగా అభివృద్ధి చేసేందుకు శ్రీకారం చుట్టామని ఆయన తెలియజేశారు. ఎమ్మెల్యే అరవ



శ్రీధర్ యువకుడని ఉత్సాహవంతుడని ఉమ్మడి ప్రభుత్వంలో అభివృద్ధి పట్ల శ్రద్ధ వహిస్తున్నారని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కంట్రోలర్ శివారెడ్డి జనసేన నాయకులు నాగేంద్ర, పిసిఎస్ బ్రదర్, టిడిపి నాయకులు కట్టా గుండయ్య నాయుడు, తుమ్మెద తిరుపాల్ మంగంపేట నాయకులు తల్లెం రమణారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవికుమార్ రాజు, శెట్టిగుంట షఫీ తోపాటు వీఆర్వోలు అరవ వెంకటయ్య, వీరాంజనేయులు, తులసి, తోపాటు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

# సన్ షైన్ హాస్పిటల్ ద్వారా ప్రొద్దుటూరు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి



ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): సన్ షైన్ హాస్పిటల్ ద్వారా ప్రొద్దుటూరు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక గాంధీరోడ్డులోని మౌలానా ఆజాద్ వీధి–2 నందు సన్ షైన్ హాస్పిటల్ ను ఆయన మాజీ ఎమ్మెల్సీ చదిపిరాళ్ల నారాయణరెడ్డి, శాంతిరామ్ మెడికల్ కాలేజ్ చైర్మన్ శాంతిరాముడు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో అందుబాటులో వుండే ప్రదేశంలో, అన్ని రకాల వైద్య సదుపాయాలతో సన్ షైన్ హాస్పిటల్ ను ఏర్పాటు చేయడం శుభపరిణామమన్నారు. ఈ హాస్పిటల్ ద్వారా ప్రజలకు మంచి సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వియస్ ముక్తియార్, జిల్లా రిటైర్డ్ జడ్జి ఇస్మాయిల్, పట్టణంలోని ప్రముఖ వైద్యులు పాల్గొన్నారు.

# వైసీపీకి సినీ నటుడు అలీ రాజీనామా

కడప బ్యూరో సూర్య వాస్తవం : వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు సినీ నటుడు అలీ ప్రకటించారు. గత ప్రభుత్వంలో ఆయన ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారుగా పనిచేశారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి కనబర్చినా టికెట్ దక్కలేదు. దీంతో అలీ వైసీపీ తరఫున ఎన్నికల ప్రచారంలోనూ పాల్గొనలేదు. ఇప్పుడు పార్టీకి రిజైన్ చేశారు.



# కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి ని సన్మానించిన లయన్ పి. ఖాసీమ్ ఖాన్



కడప బ్యూరో సూర్య వాస్తవం : కడప నగరం లయన్ పి. ఖాసీమ్ ఖాన్ స్వగృహము నందు కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి ని మరియు తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ని తన కుటుంబ సభ్యులతో కలిసి లయన్ పి. ఖాసీమ్ ఖాన్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప నగర అభివృద్ధికి ఎమ్మెల్యే తో పాటుగా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు పాటు పడుతారని ఆశిస్తున్నామన్నారు. వారికి తమవంతుగా సహాయ సహకారాలు అందిస్తామ్మన్నారు.

# విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

### –సిద్దవటం ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు



సిద్దవటం సూర్య వాస్తవం : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమం జులై 1వ తేదీ అర్హులైన ప్రతి ఒక్క పెన్షన్ దారుడికి పంపిణీ చేయాలని ఎంపీడీఓ ఉమామహేశ్వరరావు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన ఎంపీడీఓ కార్యాలయంలో సచివాలయ ఉద్యోగులకు సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అర్హులైన పెన్షన్ దారులకు పెన్షన్ అందజేయాలన్నారు. అలసత్వం వహించినట్లయితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# రేపు రోటరీ క్లబ్ పట్టణ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): రేపు రోటరీ పట్టణ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం జరగనుందని, వారితో పాటు రోటరీ డిస్ట్రిక్ట్ 3160 గవర్నర్ గా తాను బాధ్యతలు స్వీకరించనున్నామని సాధు గోపాలకృష్ణ తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీన స్థానిక రెడ్ల కళ్యాణమండపంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, కార్యక్రమంలో గుంటూరు కు చెందిన మాజీ వరల్డ్ రోటరాక్ట్ ఛైర్ రవి వడ్లమాని, జోనల్ అధికారులు విచ్చేయనున్నారని వివరించారు. తనతో పాటు అసిస్టెంట్ గవర్నర్ గా మల్లికార్జున, జిల్లా ఛీఫ్ సెక్రటరీగా జాకీర్ అహ్మద్, రోటరీ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా బాల సూర్యారావు, శ్రీధర శర్మ నియమితుల వుతున్నారని తెలిపారు. కావున ప్రజలు, రొటేరియన్లు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రొటేరియన్లు పాల్గొన్నారు.



# అధికారుల నిర్లక్ష్యానికి విష జ్వరానికి ముగ్గురు బలి

పామిడి సూర్య వాస్తవం : మండలం పరిధిలో ఉన్నటువంటి.రామగిరి ఎగువ తాండ గ్రామంలో అతిసార వ్యాధితో.. వాంతి విరేచనాలతో బాధపడుతున్న ఒకే వారంలో ముగ్గురు వ్యక్తులు చనిపోయిన విషయం అందరికీ తెలిసిన మరి కొంతమంది ఆ వ్యాధితో బాధపడుతున్నారు ఎందుకు గల కారణం త్రాగునీరు మరియు గ్రామంలో ఈగలు దోమలు.. కంప చెట్లతో అటవీ గా మారడమే ఉన్నతాధికారులు గ్రామాన్ని దర్శించి గ్రామంలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.గ్రామపంచాయతీ కార్యదర్శి. మాత్రం ఏమి పట్టించుకోకుండా, కాలయాపన చేస్తున్నడంపై పలు అనుమానాలకు సావిస్తోంది. మేము ఎంత విషయాలు చెప్పాలని అనుకున్న ఉన్నతాధికారులు వచ్చిన తర్వాత వారి వెంట ఉన్నప్పుడు చెబితే సరే అంటాడు కానీ మరి పట్టించుకున్న పాపాన పోలేదు మా గ్రామంలో ఇంతగా జరుగుతున్న గ్రామ కార్యదర్శి మాత్రం ఎవరు చెప్పినా నేనింతే. ఆ గ్రామాలకు నాకు సంబంధం లేనట్టు వ్యవహరించడమే గాక చరవాణి ఎప్పుడు ఫోన్ చేసినా స్విచ్ ఆఫ్ లో ఉండటమే. ఇంత నిర్లక్ష్యానికి మా గ్రామస్తులు ముగ్గురు బలయ్యారని.. గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచి ఉంటే మాకు ఈ దుస్థితి కలిగేది కాదు కావున ఉన్నత అధికారులు వారు, పంచాయతీ అధికారిపై. విచారణ జరిపి ఇతని మీద తగు చర్యలు



తీసుకోవాల్సిందిగా కోరుతున్నాము

# ప్రిన్సిపల్ డాక్టర్. నరేష్ సేవలు మరువలేనివి-వైస్ ప్రిన్సిపల్ ఎస్. ప్రకాష్ రావు


పోరుమామిళ్ల, సూర్య వాస్తవం : ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.నరేష్ సేవలు మరువలేనివని, నిరాడంబరుడు, మృదుభాషి, సహనశీలి, అందరి మన్ననలు పొందిన గొప్ప ఆచార్యులని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ సగిలి ప్రకాష్ రావు అన్నారు. పోరుమామిళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన పదవీ విరమణ సమావేశంలో అన్నారు.ఈ సందర్భంగా అధ్యాపకులు డాక్టర్ నరేష్ పోరుమామిళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్సీఎన్ఆర్ ప్రొద్దుటూర్ కళాశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్ మరియు బద్వేల్ఎస్ బి వి ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వెంకట సుబ్బారెడ్డి,సీనియర్అధ్యాపకులు డాక్టర్ సులోచన, శివారెడ్డి, శ్రీధర్ మూర్తి, హరిబాబు, నగేష్ ఎంబడిఈశ్వర్, సబితా, ప్రవీణ్, గురమ్మ,బాబు రవిచంద్ర, మధుబాబు, వెంకటరావు, మల్లికార్జున, పీరయ్య, రవిచంద్ర, కళ్యాణ్ కుమార్, పిడి నరసింహారెడ్డి, కళాశాల సిబ్బంది జాకీర్ హుస్సేన్, అల్లా బకాష్, సుధీర్, ఈశ్వరయ్య, గురు ప్రసాద్, పుష్ప, సుహాసిని, రమణ, దివ్య, మోహన్ కుమార్, విద్యార్థులుపాల్గొన్నారు.



# వాటర్ ప్లాంట్‌ను పునః ప్రారంభం

## – రైల్వే కోడూరు టీడీపీఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి

రైల్వే కోడూరు, సూర్యా వాస్తవం: రైల్వే కోడూరు నియోజకవర్గం, పుల్లంపేట మండలం లోని కొత్తపేట గ్రామంలో ఆగి ఉన్న వాటర్ ప్లాంట్ ను పునః ప్రారంభం చేసిన టీడీపీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి శుక్రవారం కొత్తపేటలోని యన్ టి ఆర్ సుజల సురక్షిత త్రాగు నీటి కేంద్రాన్నిరిబ్బన్ కట్ చేసి పునః ప్రారంభించిన రైల్వే కోడూరు టీడీపీ పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి,ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎల్లప్పుడూ నియోజకవర్గం లోని ప్రజల కు అందు బాటులో ఉంటాను గ్రామంలోని సమస్య లను తమ దృష్టికి తీసుకొని వస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కారం





కొరకు కృషి చేస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో పుల్లంపేట మండలఅధ్యక్షులు అరె సుధాకర్ నాయుడు, ఉపాధ్యక్షు లు కాపీర్ల చంద్రశేఖర్ నాయుడు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రామచంద్ర నాయుడు టి డి పి సీనియర్ నాయకులు కేశినేని నారాయణ నాయుడు నందవరం అజయ్ బాబు కొత్తపేట సర్పంచ్ మణికంఠ, చిన్నం శివయ్య, సీనియర్ నాయకులు, వేంకటరమణ ముమ్మినేని విజయ్ సుధాకర్ రెడ్డీ మాజీ మండల అధ్యక్షులు కృష్ణయ్య నాయుడు ప్రభుత్వ అధికారులు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలి

## -ఎంఈఓ గంగిరెడ్డి

చెన్నూరు, సూర్యా వాస్తవం: మండలంలోని ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ అలాగే జిల్లా పరిషత్ పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులకు విద్యప్రవేశము, నేను బడికి పోత అనే కార్యక్రమం పై జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో మండల విద్యాశాఖ అధికారి గంగిరెడ్డి శుక్రవారం సమావేశం నిర్వహించడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన ప్రధానోపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యప్రవేశము అనే కార్యక్రమమును గత 5 సంవత్సరాలనుండి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎలా ఉంది అదేవిధంగా విద్యార్థులకు బోధన విధానం ఎలా ఉంది, అనే విషయాలపై దీక్ష యాప్ లో అప్లోడ్ చెయ్యాలని తెలిపారు, మండల విద్యాశాఖ అధికారి- 2 సునీత జిల్లా అకాడమిక్ నానిటరీ అధికారి రామాంజనేయరెడ్డి లు మాట్లాడుతూ,నేను బడికి పోత అనే కార్యక్రమం లో బడి బయట పిల్లలను బడిలో చేర్పించాలని దీనిపై ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని వారు తెలియజేశారు, ఈ కార్యక్రమం లో అసిస్టెంట్ కమ్యూనిటీ మొబైల్ అధికారి దశరద రామిరెడ్డి, ఏ ఎల్ ఎస్ సి ఓ విశ్వనాథ్ రెడ్డీ, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు..





# కర్నూలు జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తా

## -జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు, సూర్యా వాస్తవం : ప్రజా ప్రతినిధులు, జిల్లా ప్రజల సహకారంతో కర్నూలు జిల్లాను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఉదయం 10.15 గంటలకు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పదవీ బాధ్యతలను స్వీకరించారు. అనంతరం మత పెద్దలు సర్వమత ప్రార్థనలు నిర్వహించి కలెక్టర్‌ని ఆశీర్వదించారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టర్ పాత్రికేయులతో మాట్లాడుతూ కర్నూలు జిల్లా జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. కర్నూలు జిల్లా తనకు సొంత జిల్లా లాగా అని, తన స్వస్థలం నందికొట్కూరు నియోజకవర్గం అని, తన విద్యాభ్యాసం కొంతవరకు ఉమ్మడి కర్నూలు జిల్లాలోనే జరిగిందన్నారు... దాదాపు 20 సంవత్సరాల కిందట ఉద్యోగ రీత్యా కర్నూలు జిల్లాను విడిచి వెళ్లడం జరిగిందని, మరల 20 సంవత్సరాల తర్వాత జిల్లా కలెక్టర్ గా సొంత జిల్లాకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రజా ప్రతినిధులు, జిల్లా ప్రజల సహకారంతో జిల్లా అభివృద్ధికి మరింత కృషి చేస్తానన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతలకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకుని అమలు చేస్తానని, జిల్లా ప్రజలందరికీ మేలు చేకూరే విధంగా జిల్లా అడ్మినిస్ట్రేషన్ తరపున తీసుకోవాల్సిన అన్ని రకాల చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. తదనంతరం నూతన కలెక్టర్ కు జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, ఆదోని సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ మధుసూదన్ రావు, జిల్లా అధికారులు, తదితరులు పుష్పగుచ్చాలతో అభినందనలు తెలిపారు.

# అన్ని అనుమతులతో కార్యాలయ నిర్మాణం

## -కడప మేయర్ సురేష్ బాబు



కడప బ్యూరో సూర్య వాస్తవం : కడపలో నిర్మించిన వైసీపీ కార్యాలయం అన్ని అనుమతులతోనే నిర్మాణం చేపట్టామని జిల్లా వైసీపీ అధ్యక్షుడు, కడప మేయర్ సురేశ్ బాబు స్పష్టం చేశారు. కడపలో ఆయన శుక్రవారం మాట్లాడుతూ 'గతంలో కోట్ల రూపాయల విలువ చేసే కడప పాత మున్సిపల్ స్థలాన్ని టీడీపీ కార్యాలయం కోసం కబ్జా చేయాలని చూడలేదా?, ఆరోజు నేను కోర్టు ద్వారా స్టే తీసుకొని వచ్చాను. టీడీపీ వాళ్ళు చేస్తే సంసారం, పక్క వాళ్ళు వ్యభిచారమా' అని మండిపడ్డారు.


# టిడ్కో లబ్ధిదారులకు ఎమ్మెల్యే పార్థసారథి శుభవార్త



అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం) : ఆదోని పట్టణంలో నివసిస్తున్న టిడ్కో లబ్ధిదారులకు ఎమ్మెల్యే పార్థసారథి శుభవార్త చెప్పారు. లబ్ధిదారులకు కావలసిన సదుపాయాలు అన్ని సమకూర్చే బాధ్యత తీసుకుంటానని ప్రజలకు హామీ ఇచ్చారు.తమ ఇళ్లలోకి ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా చేరాల్సిందిగా మనవి చేశారు. లబ్ధిదారుల అందరితో సమీక్ష సమావేశం నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకుంటానని ఎమ్మెల్యే తెలియజేశారు. సూపరింటెండెంట్ ఇంజనీర్ రాజశేఖర్, డీఈ హరికృష్ణ, డీఎల్‌డీసీ శివ శంకర్, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు

# మైనార్టీ సోదరులు దుల్హన్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

## -ఏ పి ఆర్ డి సి మాజీ డైరెక్టర్ గుల్జార్ బాష



రాజంపేట టౌన్ , సూర్య వాస్తవం : 2019 నుండి 2024 వరకు కేవలం షాదీ తోఫా అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నామమాత్రంగా స్కీం ద్వారా నూతన వధూవరులకు ఆదుకొన లేదు. ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు, మైనార్టీ న్యాయశాఖ మంత్రి జనాబ్ నస్యం మహమ్మద్ ఫరూక్‌లు (షాది తోఫా )అనే పేరును మార్పు చేసి దులహన్ పథకముగా నామకరణం చేశారు. కావున పేద నూతన వధూవరులు దులహన్ పథకానికి అప్లై చేసుకోవాలని రాష్ట్ర మాజీ డైరెక్టర్ రోడ్లు మరియు భవనముల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ గుల్జార్ భాష అన్నారు ఈ సందర్భంగా సూర్య వాస్తవం తోమాట్లాడుతూ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అభివృద్ధి ,మరియు సంక్షేమము రెండింటిని సమభాగముగా పాటిస్తూ ఆంధ్ర రాష్ట్రానికి భారతదేశంలోని ఉన్నత స్థానంలో నిలబెట్టుకోవాలని కృత నిశ్చయంతో ఉన్నారని, ఈ సందర్భంగా దులహన్ పథకాన్ని పునర్ ప్రారంభించు సందర్భముగా యావత్ ఆంధ్రప్రదేశ్ ముస్లింలు హర్షం వెలుగుచ్చారు అని తెలియజేశారు.

# ప్రపంచ వృక్ష దినోత్సవం, మొక్కలు నాటండి ప్రకృతిని కాపాడండి

## చాపాడు వైద్యాధికారి డాక్టర్ రాజేష్ కుమార్



మైదుకూరు, సూర్య వాస్తవం : మైదుకూరు నియోజకవర్గంలోని చాపాడు, నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్ రాజేష్ కుమార్, డాక్టర్ ఓబులేసు ఆధ్వర్యంలో ప్రపంచ వృక్ష దినోత్సవం జరిపారు. చాపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాజేష్ కుమార్, నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఓబులేసు లు, ఆయా ఆరోగ్య కేంద్రాలలో " ప్రపంచ వృక్ష దినోత్సవం సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు నాటండి - ప్రకృతిని కాపాడండి, భవితరాలకు మంచి భవిష్యత్ నీ ఇవ్వండని వారు పేర్కొన్నారు. చాపాడు, నక్కలదిన్నె ఆసుపత్రులలో, పలు రకాల పూల మొక్కలు, పండ్ల మొక్కలు మామిడి, జామ, కలమంద, నేరేడు, మందార, మల్లె, వేప మొదలగునవి వైద్య సిబ్బందితో కలిసిమొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారి యం. రాఘవయ్య, సూపర్ వైజర్స్ బాబురెడ్డి, సరస్వతీ, ఫార్మసీ అధికారి సుభాషిణి, యుడిసి లోకేష్, ల్యాబ్ టెక్నీషియన్ పద్మావతీ సిబ్బంది నరేష్, కళావతి తదితరులు పాల్గొన్నారు.

# సినిమా


## భారతీయుడు 2పై కీలక వ్యాఖ్యలు చేసిన శంకర్




భారతీయుడు సినిమాలోనే కమల్ హాసన్ చాలా పెద్దాయన.. అప్పటికే ఆయన వయసు ఎంత కాదన్నా 75 ఏళ్ల పైనే ఉంటుంది కదా..! మరిప్పుడు సీక్వెల్ 28 ఏళ్ళ తర్వాత వస్తుంది.. మరి ఇప్పుడాయన వయసు కనీసం 100 ఏళ్లకు పైనే ఉంటుంది. మరి ఈ వయసులో ఆ రేంజ్ ఫైట్స్ ఎలా చేసాడంటారు..? ఈ ప్రశ్నకు శంకర్ ఏం సమాధానం చెప్పారో తెలుసా..? మీరే చూసేయండి.. భారతీయుడు 2 సినిమాను శంకర్ అనౌన్స్ చేసినప్పటి నుంచే అభిమానులతో పాటు అందరిలోనూ కామన్ డౌట్స్ కొన్ని అలాగే ఉండిపోయాయి. 1996లో భారతీయుడు సినిమా వచ్చింది. అప్పటికే సినిమాలో సేనాపతి ఏజ్ 75 ఏళ్లపైనే ఉంటుంది. దానికిప్పుడు సీక్వెల్ అంటే.. ఆయన వయసు 100 ఏళ్లకు పైమాటే. ఈ వయసులో సేనాపతి ఫైట్స్ ఎలా చేస్తారనేది చాలా మంది డౌట్. ట్రైలర్ విడుదలకు ముందు ఈ అనుమానాలు తక్కువగానే ఉండేవి. ఎలాగోలా మ్యానేజ్ చేస్తారేమో..? యాక్షన్ సీక్వెన్స్‌లు తక్కువగానే ఉంటాయేమో అనుకున్నారంతా. కానీ ట్రైలర్‌లో కమల్ విన్యాసాలు మామూలుగా లేవు. ఎంత లాజిక్స్ పక్కనబెట్టి చూసినా.. 100 ఏళ్ల పెద్దాయన ఇలా విన్యాసాలు చేస్తుంటే డౌట్స్ వస్తాయిగా మరి. అందుకే శంకర్‌నే ఈ ప్రశ్న సంధించారు ఆడియన్స్. మీరు చెప్పిన దాని ప్రకారం సేనాపతి వయసు 100 ఏళ్లకు పైగానే ఉంటుంది కదా.. ఆ ఏజ్‌లో ఎలా ఫైట్స్ చేస్తారని అడిగితే.. శంకర్ ఇచ్చిన ఆన్సర్ అదిరిపోయింది. చైనాలో ఓ మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ ఉన్నారు.. అతని పేరు లు జిజియన్.. 120 ఏళ్ల వయసులోనూ మార్షల్ ఆర్ట్స్ చేస్తున్నారు.. గాల్లో ఎగురుతూ తంతున్నాడు.. అతడే మాకు స్పూర్తి అంటూ చెప్పేసారు. భారతీయుడులో సేనాపతి మర్మ కళై అనే యుద్ధ కళలో ప్రావీణ్యుడు. యోగా, ధ్యానం చేస్తుంటాడు.. ఇవన్నీ ఉన్నపుడు వయసు అసలు ఆ పాత్రకు సమస్యే కాదని చెప్పారు శంకర్. 1996 నుంచి 2024 మధ్యలో దేశంలో జరిగిన అతిపెద్ద కుంభకోణాల నేపథ్యంలో భారతీయుడు 2 కథ సాగుతుందని తెలిపారు శంకర్. జులై 12న విడుదల కానుంది ఈ చిత్రం.


## మ్యాగజైన్ పై మృణాల్ మెరుపులు..

## అదరహో అనిపించిన అమ్మడి అందం



టాలీవుడ్ లో చేసింది తక్కువ సినిమాలే అయినా స్టార్ హీరోయిన్ సొంతం చేసుకున్న భామతో మృణాల్ ఠాకూర్ ఒకరు. బాలీవుడ్ లో సీరియల్స్ చేసి ఆతర్వాత సినిమాల్లోకి వచ్చింది మృణాల్. అక్కడ రెండు మూడు సినిమాలు చేసింది. ఆతర్వాత తెలుగులో సీతారామం అనే సినిమాతో పరిచయం అయ్యింది. హనురాఘవాపుడి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఈ సినిమాలో సీతామహాలక్ష్మీగా ఆకట్టుకుంది మృణాల్ ఠాకూర్. ఈ అమ్మడి నటనకు అందరూ ఫిదా అయ్యారు. ఆతర్వాత నేచరల్ స్టార్ నాని తో కలిసి హాయ్ నాన్న అనే సినిమా చేసింది. ఈ సినిమా కూడా మంచి విజయాన్ని అందుకుంది. హాయ్ నాన్న సినిమా తర్వాత మృణాల్ క్రేజ్ డబుల్ అయ్యింది. వరుసగా సినిమాలు క్యూ కట్టాయి. విజయ్ దేవరకొండతో కలిసి ఫ్యామిలీ స్టార్ అనే సినిమా చేసింది మృణాల్ ఠాకూర్. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. దాంతో మృణాల్ కాస్త నిరాశపడింది. రీసెంట్ గా మరో బ్లాక్ బస్టర్ మూవీలో మెరిసింది. రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా నటించిన కల్కి సినిమాలో చిన్న పాత్రలో కనిపించింది మృణాల్ ఠాకూర్. ఇదిలా ఉంటే తాజాగా సోషల్ మీడియాలో కొన్ని ఫోటోలు షేర్ చేసింది. మ్యాగజైన్ కోసం ఇలా కొన్ని స్టిల్స్ ఇచ్చింది మృణాల్.

## జూనియర్ ఆర్తి అగర్వాల్



సోషల్ మీడియా పుణ్యమా అని సెలబ్రిటీల క్రేజ్ విపరీతంగా పెరిగిపోతోంది. హీరోయిన్స్ సోషల్ మీడియా ద్వారా అభిమానులను పెంచుకుంటున్నారు. అయితే సోషల్ మీడియా వల్ల లేని పోనీ తలనొప్పులు తెచ్చుకున్న ముద్దుగుమ్మలు కూడా ఉన్నారు. సోషల్ మీడియా ఎప్పుడూ హీరోయిన్స్ పై ఓ కన్నేసి ఉంటుంది. నెటిజన్స్ సెలబ్రెటీలను రెగ్యులర్‌గా ఫాలో అవుతుంటారు. తమ అభిమాన హీరోలు, హీరోయిన్స్ కు సంబంధించిన ఫోటోలు, వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ హంగామా చేస్తుంటారు. తమ ఫేవరెట్ హీరోయిన్స్ లేటెస్ట్ ఫోటో షూట్స్ నుంచి చైల్డ్ హుడ్ ఫోటోలను కూడా పంచుకుంటూ ఉంటారు. ఈ క్రమంలోనే తాజాగా ఓ హీరోయిన్ ఫోటోను ఇప్పుడు నెటిజన్స్ తెగ షేర్ చేస్తున్నారు. ఇంతకు పై ఫొటోలో ఉన్న చిన్నారి ఎవరో గుర్తుపట్టారా.? చిన్న వయసులోనే చీరకట్టుకుని క్యూట్ గా కనిపిస్తున్న ఆ చిన్నారి ఇప్పుడు కుర్రాళ్ళ డ్రీమ్ గర్ల్. చేసింది తక్కువ సినిమాలే అయిన విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. కుర్రాళ్ళ డ్రీమ్ గర్ల్ గా మారిపోయింది. అందంతో ఆకట్టుకుంటూనే.. తన డాన్స్ తో మెస్మరైజ్ చేస్తుంది. ఈ అమ్మడిని చూసిన వారంతా జూనియర్ ఆర్తి అగర్వాల్ అని అంటుంటారు. ఇంతకు ఆ చిన్నది ఎవరో కాదు. లేటెస్ట్ సెన్సేషన్ శ్రీలీల. కన్నడ ఇండస్ట్రీ నుంచి వచ్చిన ఈ చిన్నది. తెలుగులో స్టార్ హీరోయిన్ గా మారిపోయింది. శ్రీలీలలకు మాత్రం మంచి క్రేజ్ వచ్చింది. ప్రస్తుతం మరోసారి రవితేజ తో ఓ సినిమా చేస్తుంది.

# ఆరోగ్యం

## ఆ అనారోగ్య సమస్యలుంటే యాలుకలు తినకూడదు..



వంటల్లో సువాసన కోసం ఉపయోగించే మసాలా దినుసులలో యాలుకలు ఒకటి. పోషకాలు సమృద్ధిగా ఉండే యాలుకలు మంచి ఫ్లేవర్ ఇవ్వడంతో పాటుగా మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. యాలుకలు మౌత్ ఫ్రెషనర్ గా కూడా ఉపయోగపడతాయి. యాలుకలలో ఉన్న బోలెడన్ని ఔషధ గుణాలు మన జీర్ణవ్యవస్థ సక్రమంగా పనిచేసేందుకు దోహదపడతాయి. అంతేకాదు క్యాన్సర్ వంటి సమస్యలు రాకుండా కాపాడతాయి. యాలుకలు డిప్రెషన్ ను తగ్గిస్తాయి. పాలలో చిటికెడు యాలకుల పొడి వేసుకుని తాగితే మెటబాలిజం కూడా మెరుగుపడుతుంది. బీపీ, షుగర్ వ్యాధులను కంట్రోల్ చేసే గొప్ప గుణాలు యాలుకలకు ఉన్నాయి. ఎన్నో ఔషధ గుణాలు ఉన్న యాలుకలు శారీరక ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయి. అయితే యాలుకలు కొంతమందికి అస్సలు మంచిది కాదని చెబుతున్నారు. కొన్ని అనారోగ్య సమస్యలతో బాధపడేవారు యాలకులను అసలు తీసుకోకూడదని చెబుతున్నారు. యాలుకలు తీసుకోకుండా జాగ్రత్త పడవలసిన వారు ఎవరు? ఏ అనారోగ్య సమస్యలు ఉన్నవారు యాలుకలు తీసుకోకూడదు? వంటి అంశాలను గురించి ప్రస్తుతం మనం తెలుసుకుందాం. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం గర్భధారణ సమయంలో అధిక మొత్తంలో యాలకులు తీసుకోవడం మంచిది కాదు. గర్భిణీ స్త్రీలు యాలుకలు తినే అలవాటు ఉంటే కచ్చితంగా ఒకసారి వైద్యున్ని సంప్రదించాలి. అంతేకాదు శ్వాసకోశ సమస్యలతో ఇబ్బంది పడుతున్న వారు యాలుకలను అస్సలు తీసుకోకూడదు ఒకవేళ అలాంటి వారు ఎవరైనా యాలకులను తీసుకుంటే వారికి శ్వాసకోశ సమస్యలు మరింత రెట్టింపు అవుతాయి. ఇక అలర్జీలతో బాధపడేవారు యాలకులు తీసుకోవడం మంచిది కాదు. యాలుకలు అలర్జీలను మరింత పెంచి అనవసరపు ఇబ్బందులను కలిగిస్తాయి. దగ్గు సమస్యతో బాధపడేవారు యాలకులు తీసుకోవడం మంచిది కాదు. అంతేకాదు బాగా వికారంగా అనిపించినప్పుడు కూడా యాలుకలు తీసుకోకూడదు. అలాంటి సమయంలో యాలుకలు తీసుకుంటే ఇబ్బంది ఎదురవుతుందని, వాంతులు అయ్యే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. మొత్తంగా చూస్తే ఈ ఐదు సమస్యలు ఉన్నవారు యాలుకలకు దూరంగా ఉండడం మంచిది.

## పది ప్రాధమిక సూత్రాలతో ఆరోగ్యంగా.. ఇంకా ఫిట్ గా!!

ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు పెద్దలు. ఇటీవల కాలంలో ప్రతి ఒక్కరు అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఏ ఇంట్లో చూసినా ఆరోగ్యానికి సంబంధించిన ఆందోళన ఎక్కువగా ఉంటుంది. ప్రతి ఇంట్లోనూ సంపాదించిన దానిలో సగభాగానికి ఎక్కువ రోగాలకు మందులకే పోతుంది. అయితే ఆరోగ్యంగా ఉండాలంటే ఏం చెయ్యాలి అనేది ప్రతి ఒక్కరు తెలుసుకుంటే జబ్బుల బారిన పడరు. ఆసుపత్రులకు, మందులకు అనవసరంగా డబ్బు వృధాగా ఖర్చు చేయరు. ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతీరోజు మన దైనందిన జీవితంలో కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుంది. ఒక పది ప్రాధమిక సూత్రాలను అర్థం చేసుకుని పాటిస్తే కచ్చితంగా ఆరోగ్యంగా, ఫిట్ గా ఉంటాము. ఇక వాటి గురించి ప్రస్తుతం మనం తెలుసుకుందాం.. ఆరోగ్యంగా ఉండాలనుకునే వారు 10 మంచి అలవాట్లను నేర్చుకుంటే ఎప్పటికీ ఆరోగ్యంగా ఉండొచ్చు. అంతేకాదు ఫిట్ గా కూడా కనిపించవచ్చు. మరి అలవాట్ల గురించి చెప్పుకోవాలంటే పౌష్టికాహారాన్ని ప్రతిరోజు తినాలి. మనం తినే ఆహారం విషయంలో కచ్చితంగా జాగ్రత్తలు తీసుకోవాలి. విపరీతమైన నూనె తో చేసిన ఆహార పదార్థాలను తినకుండా ఉంటేనే మంచిది. మనం తీసుకునే ఆహారంలో చక్కెర లేకుండా చూసుకోవాలి. అంతేకాదు మద్యపానం అలవాటు లేకుండా చూసుకోవాలి. ప్రతిరోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. శారీరక శ్రమ లేకుంటే ఆరోగ్యంగా ఉండడం కష్టం. కాబట్టి వ్యాయామాన్ని మర్చిపోకూడదు. ఎప్పుడు శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచుకోవడానికి తగినంత మంచి నీటిని తాగాలి. విటమిన్ సి మన శరీరంలో తగినంత ఉండేలా జాగ్రత్త తీసుకోవాలి. ఎల్లప్పుడు శుభ్రంగా ఉండాలి. గట్ హెల్త్ ఉండేలా చూసుకోవాలి. ప్రతిరోజు తగినంత నిద్ర పోవాలి. ఈ అలవాట్లను చేసుకుంటే ఆరోగ్యంగానూ , ఫిట్ గాను ఉంటాము. ఎవరైతే ప్రతిరోజూ పైన పేర్కొన్న ప్రాథమిక సూత్రాలను తమ జీవితంలో భాగంగా చేసుకుంటారో అలాంటివారు ఆరోగ్యంగా ఉండడంతోపాటు, అనుకున్నది సాధించగలుగుతారు. సంతోషకరమైన జీవనాన్ని గడుపుతారు. మరింకెందుకు ఆలస్యం .. ప్రతీరోజూ ఈ మంచి అలవాట్లను చేసుకోండి. ఆపై మీరే మీ ఆరోగ్యంలో మార్పు చూడండి.



# క్రీడలు

## భారత్ సుదీర్ఘ నిరీక్షణకు తెర పడనుందా?.. సఫారీలకు తొలి టైటిలా..?




టీ20 ప్రపంచకప్‌లో ఆ రెండు జట్లు అజేయంగా తుది పోరుకు చేరాయి. ఫైనలిస్టులు ఒక్క మ్యాచ్‌లోనూ ఓడిపోకుండా రావడం ఇదే తొలిసారి. పొట్టి కప్ చరిత్రలోనే మొదటిసారిగా దక్షిణాఫ్రికా ఫైనల్‌కు చేరుకోగా.. రెండో కప్‌ను నెగ్గాలనే పట్టుదలతో ఉన్న భారత్ ముంగిట 17 ఏళ్ల నిరీక్షణకు ముగింపు పలికే అవకాశం నిలిచింది. ఇరు జట్ల మధ్య శనివారం ఫైనల్ జరగనుంది. పొట్టి కప్‌లోని గ్రూప్, సూపర్-8 స్టేజ్‌లో భారత్ పెద్దగా ఇబ్బంది పడలేదు. సెమీస్‌లోనూ టఫ్ జట్టుగా భావించిన ఇంగ్లాండ్ నుంచి పెద్దగా ప్రతిఘటన ఎదురుకాలేదు.

దక్షిణాఫ్రికా పరిస్థితి అలా కాదు. సెమీస్ వరకు హేమాహేమీ టీమ్‌లతో తలపడి నాకౌట్‌కు చేరింది. ఇక్కడ మాత్రం పెద్దగా కష్టపడకుండా అఫ్గాన్‌పై సులువుగానే విజయం సాధించి టైటిల్ కోసం తుది పోరుకు వచ్చింది.

భారత్-దక్షిణాఫ్రికా జట్లు ఇప్పటివరకు 26 టీ20ల్లో తలపడ్డాయి. టీమ్‌ఇండియా 14, సౌతాఫ్రికా 11 మ్యాచుల్లో గెలిచాయి. ఒక మ్యాచ్ ఫలితం తేలలేదు. గతేడాది చివర్లలో జరిగిన మ్యాచ్‌లో 201/7 స్కోరు చేసిన భారత్.. సఫారీ జట్టును 95 రన్స్‌కే ఆలౌట్ చేసింది.

టీ20 వరల్డ్‌కప్‌ల్లోనూ ఆరుసార్లు తలపడగా.. భారత్ నాలుగింట్లో, దక్షిణాఫ్రికా రెండింట్లో గెలిచాయి. పొట్టి కప్‌ల్లో టీమ్‌ఇండియా అత్యధిక స్కోరు 186. అత్యల్ప స్కోరు 118. దక్షిణాఫ్రికా అత్యధిక స్కోరు 172 పరుగులు, అత్యల్పం 116 రన్స్.

ఈసారి అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో దక్షిణాఫ్రికా బ్యాటర్లలో ఒక్కరు కూడా టాప్-5లో లేరు. కానీ, ఆ జట్టు సమష్టిగా రాణించి విజయాలు సాధించింది. సూపర్-8లోనే బలమైన విండీస్, ఇంగ్లాండ్‌ను అలవోకగా చిత్తు చేసింది. క్వింటన్ డికాక్ (204) ఆ జట్టు తరఫున అత్యధిక పరుగులు చేశాడు. మిగతావారూ తలో చేయి వేసి మద్దతుగా నిలిచారు. మార్‌క్రమ్, హెండ్రిక్స్, క్లాసెన్, మిల్లర్, స్టబ్స్‌తో భారత బౌలర్లకు సవాల్ తప్పదు. టీ20 ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికా బౌలర్లు అదరగొట్టేస్తున్నారు. నోకియా (13), రబాడ (12), షంసీ (11) ప్రత్యర్థి బ్యాటర్లను ముప్పుతిప్పలు పెడుతున్నారు. నోకియా నాలుగు ఓవర్లలో 7 పరుగులే ఇచ్చి ఏకంగా 4 వికెట్లు తీశాడు. కొత్త బౌలర్ బార్ట్‌మన్ కూడా జోరుమీదున్నాడు. మార్‌క్రమ్ పార్ట్‌టైమ్ స్పిన్‌తోనూ ఇబ్బందులే. దక్షిణాఫ్రికా స్పిన్నర్ షంసీ కీలక సమయంలో వికెట్లు తీస్తున్నాడు. విండీస్ పిచ్‌లు స్పిన్‌కు అనుకూలంగా ఉన్నాయని తెలుసు. అతడిని ఎదుర్కోవడం కాస్త కష్టంగానే ఉంటుంది. మన జట్టులో కుల్‌దీప్ కూడా ఇలాంటి ప్రదర్శనే చేస్తున్నాడు.

రోహిత్ మరో 33 పరుగులు చేస్తే ప్రపంచకప్‌లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్‌గా నిలుస్తాడు. ప్రస్తుతం అతడు 248 పరుగులతో ఉన్నాడు. అఫ్గాన్ బ్యాటర్ గుర్బాజ్ (281) ముందున్నాడు.

టాప్ బౌలర్‌గా మారాలంటే అర్ష్‌దీప్ సింగ్‌కు మరో మూడు వికెట్లు కావాలి. ఫరూఖి 17 వికెట్లతో ఉండగా.. అర్ష్‌దీప్ 15 వికెట్లు తీశాడు. బుమ్రా 13 వికెట్లతో ఐదో స్థానంలో ఉన్నాడు. ఫైనల్‌లో దక్షిణాఫ్రికాపై మరో అద్భుత ప్రదర్శన చేస్తే పెద్ద కష్టమేం కాదు.

## తొలి రోజు ఆట పూర్తి.. భారత మహిళల రికార్డు స్కోరు

చెన్నై: దక్షిణాఫ్రికాతో జరుగుతున్న ఏకైక టెస్టులో టీమ్ ఇండియా తొలిరోజు ఆట ముగిసింది. టాస్ నెగ్గి బ్యాటింగ్ ఎంచుకున్న భారత మహిళా జట్టు 4 వికెట్లు కోల్పోయి 525 పరుగులు చేసింది. మహిళా క్రికెట్ చరిత్రలోనే తొలి రోజు ఆటలో అత్యధిక పరుగులు చేసిన జట్టుగా నిలిచింది. ఓపెనర్లు షెఫాలీ వర్మ , స్మృతి మంధాన వీరవిహారం చేశారు. వన్డేలను తలపించినట్లుగా ఆడారు. జట్టు స్కోరు 292 పరుగుల వద్ద మందాన రనౌట్‌గా వెనుదిరింది. వీరిద్దరూ కలిసి తొలి వికెట్‌కు 292 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఇప్పటివరకు మహిళా టెస్టు క్రికెట్ చరిత్రలో తొలి వికెట్‌కు 241 పరుగులు చేసిన కిరణ్ బలుచ్, సజ్జిదా షా జోడీ రికార్డును వీరు బద్దలు కొట్టారు. తొలి డౌన్‌లో వచ్చిన సుభా సతీశ్ (15) నిరాశ పరిచింది. జెమీమా రోడ్రిగ్స్ (55) అర్ధశతకంతో ఆకట్టుకుంది. ప్రస్తుతం హర్మన్‌ప్రీత్ కౌర్ (42టి), రిచా ఘోష్ (43టి) క్రీజులో ఉన్నారు. తాజా మ్యాచ్‌తో భారత్ మహిళా జట్టు అనూహ్య రికార్డులను సొంతం చేసుకుంది. అత్యధిక భాగస్వామ్య రికార్డుతోపాటు, తొలిరోజు ఆటలో అత్యధిక పరుగులు చేసిన జట్టుగా నిలిచింది. 1935లో ఇంగ్లాండ్, న్యూజిలాండ్ మ్యాచ్‌లో బ్రిటన్ మహిళలు తొలిరోజు 4 వికెట్ల నష్టానికి 431 పరుగులు చేశారు. ఇప్పటి వరకు అదే అత్యధిక స్కోరు. 89 ఏళ్ల తర్వాత తాజాగా ఆ రికార్డు బద్దలైంది.









IRS PUBLICATIONS, 13-2-819-2, RAMBO RESIDENCE, RTC BUS STAND ROAD, SRINIVAS NAGAR, ANANTAPUR ANANTAPUR, ANDHRA PRADESH, 515001 GSTIN: 37AAJFI5233N1ZY TEL:7672042522 - EDITOR : M. IRSHAD BAIG - CELL - 918500425222.